# వాస్తవం

డెయిలీ. కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

గురువారం 15.10.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి


## జ్ఞానేష్ కుమార్‌కు వ్యతిరేకంగా రాహుల్, ప్రతిపక్షాల పిటిషన్

రిజిస్టర్ చేసిన సుప్రీంకోర్టు

26న కేసు విచారణకు వచ్చే అవకాశం



02

# గనుల్లో కోల్‌మాల్

## ❍40 లక్షల టన్నుల బొగ్గు మాయం

## ❍సిరుల సింగరేణిని అవినీతి గనిగా మార్చారు






- పెరిగిన అవినీతి.. తగ్గిన ఉత్పత్తి
- సింగరేణి సంస్థను అబాసు పాలు చేసి అమ్మకానికి పెట్టాలని చూస్తున్నారు
- సింగరేణిని కాంగ్రెస్ చంపే ప్రయత్నం చేస్తోంది
- కిషన్‌రెడ్డి, రేవంత్‌రెడ్డి మిలాఖత్ అయ్యే సింగరేణిలో అవినీతిని కొనసాగిస్తున్నారు
- కార్మిక గర్జనలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

11

కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే సింగరేణిలో అవినీతి పెరిగిపోయి, ఉత్పత్తి తగ్గిపోయిందని, ఇందుకు కార్మికులు బాధ్యులు కారని, కాంగ్రెస్సే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. బుధవారం సాయంత్రం జవహర్‌లాల్ స్టేడియంలో జరిగిన సింగరేణి కార్మిక గర్జన బహిరంగ సభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

## హైదరాబాదుడులో భారత్ బోల్తా

**ఉప్పల్ టీ20లో వెస్టిండీస్‌దే విజయం**

**శాంసన్, తిలక్, నితీశ్ మెరుపులు వృథా**

**శతక్కొట్టిన కెప్టెన్ హోప్..5 వికెట్లతో కీమో పాల్ దెబ్బ**



12

కరీబియన్ పవర్ హిట్టర్లు మరోసారి తమ ఖలేజా చూపెట్టారు. సూపర్ ఫామ్‌లో ఉన్న కెప్టెన్ షై హోప్ (50 బంతుల్లో 4 ఫోర్లు, 9 సిక్సర్లతో 102 నాటౌట్) శతక విజృంభణకు తోడు ఫ్లాట్ వికెట్‌పై కీమో పాల్ (5/41) ఐదు వికెట్లతో పంజా విసరడంతో బుధవారం జరిగిన నాలుగో టీ20లో విండీస్ 24 పరుగుల తేడాతో భారత్‌ను ఓడించింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-2తో సమం చేసింది.

## నిమ్స్‌లో ఓపీ సమయం పెంపు

**మధ్యాహ్నం 2.00 గంటల వరకు రిజిస్ట్రేషన్లు**




**హైదరాబాద్ , అక్టోబర్ 14 :** హైదరాబాద్‌లోని ప్రతిష్టాత్మక నిమ్స్ దవాఖానలో ఔట్‌పేషెంట్ (ఓపీ) రిజిస్ట్రేషన్ సమయాన్ని పొడిగించారు. ప్రస్తుతం ఓపీ రిజిస్ట్రేషన్లు ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు ఉండగా.. ఇప్పుడు మధ్యాహ్నం 2.00 గంటల వరకు పొడిగించారు. దూరప్రాంతాల నుంచి వచ్చే రోగులకు ఈ పెంపు వెసులుబాటు కల్పించనుంది. ఓపీ రిజిస్ట్రేషన్ సమయం పెంపుతో ఆ మేరకు వైద్యులు కూడా సాయంత్రం వరకు అందుబాటులో ఉండనున్నారు. కొన్ని కీలకమైన వైద్య పరీక్షల నివేదికలకు, స్పెషలిస్టుల అపాయింట్‌మెంట్ కోసం నిరీక్షణకు సైతం అధికారులు చెక్ పెట్టారు. ఓపీలో రిజిస్ట్రేషన్ అయిన రోజే ఎంఆర్ఐ మినహా ఇతర అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించేలా ఆదేశాలు జారీచేశారు. దీంతో వాటి నివేదికలు సైతం ఒకటి రెండు గంటల్లోనే రావడంతో అదే రోజు వాటిని వైద్యులకు చూపించి, చికిత్స పొందే వెసులుబాటు లభించింది.

## ముఖ్యమంత్రీ.. నేను మాట్లాడొద్దా?

**రేవంత్‌రెడ్డి స్పీచ్‌కు వీహెచ్ బ్రేక్**

**ప్రసంగం ఆపి వెనుదిరిగిన సీఎం**

**బిజినెస్ సమ్మిట్‌లో చేదు అనుభవం**




హైదరాబాద్, అక్టోబర్ 14 : సీఎం రేవంత్‌రెడ్డికి చేదు అనుభవం ఎదురైంది. ముఖ్యమంత్రి ప్రసం గాన్ని కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్(హన్మంతరావు) అడ్డుకొని షాక్ ఇచ్చారు. ఊహించని ఈ పరిణా మంతో బిత్తరపోయిన సీఎం.. మాట్లాడకుండా వెనుదిరగడం చర్చనీయాంశమైంది. బుధవారం సమాఖ్య చాంబర్ ఆఫ్ కామర్స్ (సీఎస్ఎస్) ఆధ్వర్యంలో హైటెక్స్‌లో ఏర్పాటుచేసిన బిజినెస్ సమ్మిట్‌లో ఈ ఘటన చోటుచేసుకున్నది. సీఎం రేవంత్‌రెడ్డిని మాట్లాడాల్సిందిగా నిర్వాహకులు కోరడంతో మైక్ వద్దకు వెళ్లిన సీఎం స్పీచ్‌కు సిద్ధమయ్యారు. అంతలోనే వేదికపై ఉన్న వీహెచ్.. 'ముఖ్యమంత్రీ.. నేను మాట్లాడొద్దా..' అంటూ ప్రశ్నించారు. దీంతో రేవంత్‌రెడ్డి చేసేదేమీలేక వెళ్లి తన కుర్చీలో కూర్చొన్నారు. 'నా కోటా కూడా నువ్వే మాట్లాడు' అంటూ వెళ్లిపోవడం గమనార్హం.

# యువత గంజాయికి దూరంగా ఉండాలి

**చెన్నూరు పట్టణ సీఐ బన్సీలాల్**

**గంజాయి మొక్కలను తరలిస్తున్న ఇద్దరి అరెస్ట్**

**వాస్తవం : చెన్నూర్**

పెట్రోలింగ్‌లో భాగంగా అనుమానాస్పదంగా తిరుగుతున్న మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా తొడ్స మరియు ఏమిలీకి చెందిన ఇద్దరు వ్యక్తులను తనిఖీ చేయగా, వారి వద్ద 350 గంజాయి మొక్కలు ,4 గంజాయి చెట్లు ఉన్నట్లు గుర్తించారు.ఒక వ్యక్తి వద్ద 15 వేల విలువైన 4 గంజాయిచెట్లు మరియు సుమారు రూ.20 వేల విలువైన 350 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనకు సంబంధించి చెన్నూర్ పట్టణ పోలీసులు వివరిస్తూ ఎటపల్లి జిల్లాకు చెందిన పై ఇద్దరు వ్యక్తులు గత కొంతకాలంగా చత్తిస్గఢ్‌కు చెందిన ఒక వ్యక్తి వద్ద తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి ఎక్కువ ధరకు తెలంగాణానికి యువకులకి అమ్ముతూ డబ్బులు సంపాదిస్తున్నారు.అందులో భాగంగా పై ఇద్దరు వ్యక్తులు గంజాయి మొక్కలను కొనుగోలు చేసి చెన్నూర్, మంచిర్యాల మరియు కరీంనగర్ జిల్లాలలో యువకులకి ప్లాంటేషన్ నిమిత్తం అమ్మటా నికి వచ్చి పోలీసులకి పట్టుబడినట్లు సీఐ తెలిపారు.ఈ సందర్భంగా పట్టణ సీఐ బన్సీలాల్ మాట్లాడుతూ.. గంజాయి సేవించడం, విక్రయించడం, అక్రమంగా రవాణా చేయడం లేదా సరఫరా చేయడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.యువత గంజాయికి దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు, గంజాయి అక్రమ కార్యకలాపాల నియంత్రణకు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.





## దుర్గా దేవి సన్నిధిలో మహా అన్న ప్రసాదం



**వాస్తవం : కొడిమ్యాల:**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామంలోని బస్టాండ్ వద్ద నవదుర్గ సేవాసమితి ఆ ధ్వర్యంలో దుర్గాదేవి సన్నిధిలో బుధవారం నాలుగో రోజు పూజలు నిర్వహించారు మహా చండీ దేవి  అవతారంలో దుర్గాదేవి భక్తులకు దర్శమిచ్చారు అనంతరం మధ్యాహ్నం మహా అన్నదాన ప్రసాదం నిర్వహించారు భక్తులు పాల్గొన్నారు.

## జ్ఞానేష్ కుమార్‌కు వ్యతిరేకంగా రాహుల్, ప్రతిపక్షాల పిటిషన్

**రిజిష్టర్ చేసిన సుప్రీంకోర్టు**

**26న కేసు విచారణకు వచ్చే అవకాశం**



**ఢిల్లీ:** సీఈసీ జ్ఞానేష్ కుమార్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీతోపాటు ఇండియా బ్లాక్‌కు చెందిన 11 పార్టీలు కలిసి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్‌కు సుప్రీంకోర్టు రిజిష్టర్ చేసి, విచారణకు స్వీకరించింది. దీని ప్రకారం అక్టోబర్ 26న కేసు విచారణకు వచ్చే అవకాశం ఉంది. సుప్రీంకోర్టు నిబంధనలకు అనుగుణంగా ఈ పిటిషన్‌కు ఒక రిట్ నెంబర్ రావడంతో, వరుస ప్రకారం విచారణ మొదలవుతుంది. ఈ పిటిషన్‌ను మొదట రాహుల్ గాంధీ, ఆ తర్వాత మరో 11 పార్టీలు కలిసి దాఖలు చేశాయి. ఆ తర్వాత టి.తిరుమవలవన్, సజ్జాద్ అహ్మద్ కిచ్లూ కలిసి పిటిషన్లో చేరారు. దీంతో ఈ పిటిషన్ దాఖలు చేసిన వారి సంఖ్య 13కు చేరింది. భారీ స్థాయిలో ఓట్ల తొలగింపు, సర్‌లో అవకతవకలు, సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా వంటి అంశాలతో ఈ పిటిషన్ దాఖలైంది.అయితే, ఈ పిటిషన్‌లో 14 తప్పులు ఉన్నట్లు సుప్రీంకోర్టు రిజిష్ట్రీ తెలిపింది. దీంతో పిటిషనర్లకు సంబంధించి తగిన ధృవపత్రాలు సమర్పించాలని సంబంధిత న్యాయవాదికి సూచించింది. తగిన కోర్టు ఫీజు (రూ.220) కూడా చెల్లించలేదని తెలిపింది. అనంతరం వీటిని సరిదిద్దడంతో సుప్రీంకోర్టు కేసు రిజిష్టర్ చేసినట్లు తెలుస్తోంది.

## కరెంటు కోతలు లేకుండా

# విద్యుత్ సరఫరా అందించాలి

**బీజేపీ  కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు రేకులపల్లి తిరుపతిరెడ్డి**

**వాస్తవం : కొడిమ్యాల :**

కరెంటు కోతలు లేకుండా సక్రమంగా విద్యుత్ ఇవ్వాలని కోరుతూ బుధవారం జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల బీజేపీ కిసాన్ మోర్చా  ఆధ్వర్యంలో  బిజెపి నాయకులు పూడూరు సబ్ స్టేషన్ లో విద్యుత్ శాఖ అధికారులకి వినతిపత్రం అందజేశారు. అనంతరం బీజేపీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు రేకులపల్లి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కరెంటు కోతలు లేకుండా  సక్రమంగా విద్యుత్ ఇవ్వాలని, కరెంటు కొరతతో రైతుల వ్యవసాయ విద్యుత్ మోటర్లు  కాలిపోతున్నాయి. రైతుల వరి పంటలు పొట్ట దశలో ఉండడంతో కరెంటు కొరతతో పంటలు ఎండిపోవడంతో పంట నష్టంతో రైతులపై ఆర్థిక భారం ఏర్పడుతుందని  ఉన్నారు. ఇదేవిధంగా కోతలు విధిస్తే రానున్న రోజుల్లో రైతుల తో కలిసి ప్రభుత్వం వ్యతిరేకత విధానాలపై పెద్ద ఎత్తున నిరసన తెలియజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు బండ నర్సింహారెడ్డి, బిజెపి నాయకులు చల్ల శ్రీనివాసరెడ్డి, ఏలేటి నరసింహారెడ్డి, వడ్లకొండ బచ్చిరాములు, బైరి హరీష్, మానుపాటి శేఖర్, గోనెపల్లి ప్రశాంత్ గౌడ్, మంచాల భూమేష్, బండి అనిల్, నర్సా గౌడ్, పొన్నం అజయ్, గొర్ల కొమురయ్య గుంటూకు రమేష్ రెడ్డి ,ఇటిక్యాల వెంకటేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# ఊరి ఊరికో జమ్మి చెట్టు..

**వాస్తవం : జగదేవపూర్**

జగదేవపూర్ మండలం తీగుల్ గ్రామంలోని పార్వతి దేవి మహంకాలమ్మ ఆలయంలో పూజలు నిర్వహించి తదనం తరం ఆలయ ఆవరణలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భట్టు సుధాకర్ రెడ్డి  గ్రామ సర్పంచ్. రజిత పరశురాములు ఉపసర్పంచ్ నాగేల్లి శ్రీనివాస్ రెడ్డి మాజీ పీఏసీఎస్ డైరెక్టర్ కామల్ల భూమయ్య మరియు నాయకులతో కలసి జమ్మి మొక్క నాటారు. ఈ సందర్భంగా చెప్యాల రాజేశ్వర్ రావు మాట్లాడుతూ మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో చేపట్టిన ఊరు ఊరుకో జమ్మి చెట్టు గుడి గుడికో జమ్మి చెట్టు అనే నినాదంతో రానున్న భావితరాల భవిష్యత్ దృష్టిలో పెట్టుకొని జమ్మి వృక్షం గొప్పతనం అందరికీ తెలియాలనే ఉద్దేశంతో బాగుందని తెలియజేస్తూ ప్రతి ఊరిలో గుడి గుడికి జమ్మి చెట్టును నాటే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎల్లయ్య మాజీ ఉప సర్పంచ్ గంద్ర శ్రీకాంత్ వార్డు సభ్యులు ఇలిటం అశ్విని కరుణాకర్ రెడ్డి శ్రీ రామ్ రెడ్డి ఆంజనేయులు నీరజ కరుణాకర్ నాయకులు దయానందా రెడ్డి ఎల్లారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అంజిరెడ్డి నర్సింహా రెడ్డి నాగేంద్ర కొమురయ్య నాగరాజు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సభ్యులు  తదితరులు పాల్గొన్నారు.



## దుర్గామాతకు పూజలు నిర్వహించిన సర్పంచ్ దంపతులు



**వాస్తవం: మాడుగులపల్లి :** మండల పరిధిలోని గారకుంటపాలెం గ్రామ సర్పంచ్ పెద్ది కృపాకర్ గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దసరా నవరాత్రులను పురస్కరించుకుని అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి కుంకుమ పూజలు,అభిషేకాలు నిర్వహించారు. కుటుంబ సమేతంగా దుర్గామాతను దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గ్రామ ప్రజలందరూ అమ్మవారి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో, పాడిపంటలతో చల్లగా ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.

### మంత్రి వివేక్ వెంకటస్వామి సమక్షంలో

# ఆప్ నాయకుడు జలీల్ జల్లు కాంగ్రెస్‌లో చేరిక

**వాస్తవం : చెన్నూర్ ఆర్ సి**

మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ లోకి వలసల పరంపర కొనసాగుతోంది. చెన్నూరు పట్టణానికి చెందిన ప్రముఖ ఆమ్ ఆద్మీ పార్టీ (ఏ ఏ పి) నాయకుడు జలీల్ జల్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు.తెలంగాణ రాష్ట్ర గనులు, కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి చెన్నూరు ఎమ్మెల్యే డా. వివేక్ వెంకటస్వామి హైదరాబాద్ నివాసంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జలీల్ జల్లుకు మంత్రి వివేక్ వెంకటస్వామి గమ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. మంత్రి వివేక్ వెంకటస్వామి చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు, నియోజకవర్గ అభివృద్ధికి ఆకర్షితులై తాము కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు జలీల్ జల్లు ప్రకటించారు.కాంగ్రెస్ పార్టీ బలో



పేతానికి, నియోజకవర్గ ప్రజా సమస్యల పరిష్కారానికి ఒక కార్యకర్తలా శ్రమిస్తానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బషీర్ భాయ్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు యువకులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యాధికారికి స్వాగత శుభాకాంక్షలు



**వాస్తవం : సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన జె.విజయ్ సాగర్‌ని జన విజ్ఞాన వేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన కార్యవర్గం బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి స్వాగతం శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన అధ్యక్షులు పారం లక్ష్మీ నారాయణ,జిల్లా ప్రధాన కార్యదర్శి ధ్యావనపల్లి శ్రీహరి ,మాజీ అధ్యక్షులు సిలివేరి సంపత్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు గంప లక్ష్మీనారాయణ,జిల్లా కోశాధి కారి మెడపట్ల కిషన్, జిల్లా కార్యదర్శి జింక శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

### కాంటాక్ట్ కార్మికులకు

# పండుగ పూట కన్నీళ్లే

**ఉత్పత్తి -లాభాలకేనా.. మేము ,**

**బోనసులకు అర్హులం కామా..?**

**వాస్తవం : మందమర్రి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణిలో పనిచేస్తున్న పర్మినెంట్ కార్మికులకు అదేవిధంగా కాంట్రాక్టు కార్మికులకు దసరా సందర్భంగా.. లాభాల బోనస్ ప్రకటించింది. ఈ లాభాల బోనస్ ను అందించడంలో మాకు అన్యాయం జరిగిందంటూ.. కాంటాక్ట్ కార్మికుల ఐక్య సంఘం సిటియు డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా.. ఆ కాంట్రాక్టు కార్మికుల సంఘం సి టి యు నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికలప్పుడు కాంట్రాక్టు కార్మికుల శ్రమను ఏ ప్రభుత్వం గుర్తిస్త లేరని మొసలి కన్నీరు కార్చి, అధికారంలోకి వచ్చాక మీరు చేసింది ఏమిటన్నారు?పర్మినెంటు కార్మికులకు ప్రతి ఒక్కరికి 1,50,000 వేల రూపాయలు ఇచ్చినప్పుడు, కాంట్రాక్టు కార్మికులకు 25 వేల రూపాయలు ఇస్తే ప్రభుత్వానికి ఏమి ఇబ్బంది.ఉత్పత్తి, లాభాల్లో లేని వివక్ష, లాభాల బోనస్ పంచడం




లో ఎందుకు చూపిస్తున్నారు.పాలకులు, కార్మికులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను సమానంగా పంచడంలో ఇంకా ఎంతకాలం ఈ వివక్షో సమాధానం చెప్పాలన్నారు.ఆశతో గద్దెనెక్కించిన కాంట్రాక్టు కార్మికులకు నిరాశలోకి నెట్టితే అదే గద్దెను దించడం తెలుసన్నారు.లాభాల బోనస్‌ను కాంట్రాక్టు కార్మికులకు 25 వేల రూపాయలు చెల్లించాలని కోరుతున్నారు.

## లక్ష్మీ కాలనీలో గ్రావెల్ అక్రమ తవ్వకాలు

**చర్ల ఎమ్మార్వోకి ఫిర్యాదు చేసిన**
**మార్కెట్ చైర్మన్ ఇర్పా శ్రీనివాసరావు**



**వాస్తవం : చర్ల:**

చర్ల మండలం లక్ష్మీ కాలనీ గ్రామ పంచాయతీ పరిధిలో ప్రభుత్వ గ్రావెల్ గుట్టను అక్రమంగా తవ్వి తరలిస్తున్నారని ఆరోపిస్తూ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్పా శ్రీనివాసరావు చర్ల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.లక్ష్మీ కాలనీలోని కస్తూరిబా పాఠశాల వెనుక ఉన్న ప్రభుత్వ గ్రావెల్ గుట్టపై అనుమతులు లేకుండా కొందరు వ్యక్తులు జేసీబీలతో తవ్వకాలు జరుపుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ అక్రమ తవ్వకాల వల్ల కస్తూరిబా పాఠశాల భవనం, ప్రహరీ గోడ దెబ్బతిన్నాయని, తాగునీటి పైప్ లైన్ ధ్వంసం కావడంతో హాస్టల్ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఈ విషయాన్ని లక్ష్మీ కాలనీ సర్పంచ్, గ్రామ స్తులతో కలిసి ఎమ్మార్వోకి తెలియజేయగా, తహసీల్దార్ లారీలను పట్టుకుని గ్రౌండ్‌లో పెట్టించారని, కానీ యజమానులు ముందుకు రావడం లేదంటూ సాకులు చెబుతున్నారే తప్ప బాధ్యులపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఇర్పా శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు.

# యాసంగిలో వరి సాగు విస్తీర్ణం తగ్గే అవకాశం

### మంత్రి తుమ్మల



**హైదరాబాద్, అక్టోబర్14 :** రానున్న యాసంగిలో వరి సాగు విస్తీర్ణం తగ్గే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ నేపథ్యంలో పశుగ్రాసం కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పంట వ్యర్థాలను కాల్చకుండా పశుగ్రాసంగా వినియోగించేలా చూడాలని సూచించారు. అవసరమైతే ఖరీఫ్ పశుగ్రాసాన్ని కొనుగోలు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. పశుగ్రాసం అందుబాటులో ఉండేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్‌లో ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు అధికారులతో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిజిటల్ వ్యవసాయంలో ఏఐ, శాటిలైట్ టెక్నాల జీకి ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. జర్మనీ ప్రతినిధులతో డిజిటల్ వ్యవసాయ సాంకేతికతపై చర్చలు జరిపినట్లు వివరించారు. శాటిలైట్ డేటాతో నేలలోని పోషకాల లభ్యత అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఒకేసారి 70 లక్షల మంది రైతులకు మట్టి పోషకాలపై సమాచారం అందించే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలిపారు.ప్రతి 12 రోజులకు ఎరువుల వినియోగంపై సమగ్ర సమాచారం అందించే అవకాశం ఉందని అన్నారు. అధిక ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించాలని ఈ సందర్భంగా రైతులకు సూచించారు. సమతుల్య ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. కొత్త సాంకేతికత కచ్చితత్వం, విశ్వసనీయతను శాస్త్రీయంగా పరిశీలించాల్సి ఉందని చెప్పారు.ఈ సందర్భంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. నేల ఆరోగ్య పరిరక్షణ, సాగు ఖర్చుల తగ్గింపునకు డిజిటల్ వ్యవసాయం ఉపయోగకరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమీక్షలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణ, యాంత్రీకరణ, గోదాముల నిర్మాణాలపై సుదీర్ఘంగా చర్చించారు.



వాస్తవం



# యువతకు విద్య, నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలే లక్ష్యం

## ఎమ్మెల్యే మందుల సామేలు

**వాస్తవం : అడ్డగూడూరు :**

యువతకు విద్య, నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలను అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. మండల కేంద్రంలో ధర్మారం రోడ్డు పక్కన నిర్మించనున్న ఐ.టి.ఐ ఎ.టి.సి సెంటర్‌కి ఎమ్మెల్యే బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత తమ ప్రతిభను అభివృద్ధి చేసుకునేందుకు అవసరమైన శిక్షణ, అధ్యయన వసతులను అందుబాటులోకి తీసుకురావడమే ఏటీసీ సెంటర్ ఏర్పాటు ఉద్దేశమని తెలిపారు. కేంద్రం నిర్మాణం పూర్తయిన తర్వాత విద్యార్థులు, యువతకు నైపుణ్యాభివృద్ధికి సంబంధించిన అవకాశాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఏటీసీ సెంటర్ అవసరాన్ని గతంలోనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, మంజూరు కోసం కృషి చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ ప్రాంత యువత స్థానికంగానే శిక్షణ, విద్యా అవకాశాలను వినియోగించు కునేలా మౌలిక వసతులను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కాంట్రాక్టర్లు త్వరగా ఏటీసీ సెంటర్ ను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి అలసత్వం వహించిన, సెంటర్ నిర్మాణాన్ని సబ్ కాంట్రాక్టర్లకు ఇచ్చిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎల్ ని నో ప్రభావంతో నష్టపోకుండా ఆరుతడి పంటలు వేసుకోవాలని రైతులకు సూచించారు. పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలని, ఖమ్మం వరంగల్ నల్గొండ పట్టభద్రుల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లు, డిసిసి ఉపాధ్యక్షులు జోజి,టీపీసీసీ రాష్ట్ర నాయకులు చిరంజీవి, సైదులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు విద్యాసాగర్, సోమన్న, సర్పంచులు సోమ నారాయణ, రమేష్, శ్రీకాంత్, లింగస్వామి, అంబేద్కర్, బాలశౌరి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాశం సత్యనారాయణ, రవీందర్ రావు,గంగరాజు,శ్రీనివాస్ రెడ్డి, సందీప్ రెడ్డి, పవన్, రాజశేఖర్ రెడ్డి, నాగరాజు,వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





### తాలిపేరు నదిలో స్నానానికి వెళ్లి

# బాలుడు మృతి



**వాస్తవం : చర్ల**

చర్ల మండలం గొల్లకట్ట గ్రామానికి చెందిన 16 ఏళ్ల బాలుడు దగ్గుపల్లి వెంకటేశ్వర్లు బుధవారం తేగడ తాలిపేరు నదిలో స్నానానికి దిగి నీటిలో మునిగి మృతి చెందిన విషాద ఘటన చోటు చేసుకుంది.పదో తరగతి విద్యార్థి అయిన వెంకటేశ్వర్లు స్నేహితులతో కలిసి వాగు వద్దకు వెళ్లగా లోతులో కాలుజారి నీటిలో గల్లంతయ్యాడు. విషయం తెలుసుకున్న చర్ల ఎస్సై నర్సిరెడ్డి ఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. స్థానికుల సహాయంతో నీటిలోనుండి బయటకు తీశారు. అప్పటికే ప్రాణాలు కోల్పోయాడు.చర్ల పోలీసులు సంఘటనా స్థలాన్ని,మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఏకైక కుమారుడు మృతితో కుటుంబంలో విషాదం నెలకొంది. వాగులో స్నానానికి వెళ్లేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు.






# రైతుల కోసం బీఆర్ఎస్ పోరుబాట

**పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి**

**24 గంటల విద్యుత్ అందించాలి**

**సంగోజిపేట్ సబ్‌స్టేషన్ ముందు బైఠాయింపు**

**రైతుల పంటలను పరిశీలించి, వారి సమస్యలపై గళమెత్తిన బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు మోరిల్ శ్రీనివాస్ రావ్**

**వాస్తవం : బాన్సువాడ**

పంటలు ఎండిపోయి పెట్టుబడులు సైతం చేతికందని దుస్థితిలో ఉన్న రైతాంగాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు మోరిల్ శ్రీనివాస్ రావ్ డిమాండ్ చేశారు. రైతులకు 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని కోరుతూ సంగోజిపేట్ సబ్‌స్టేషన్‌ను ముట్టడించి, రైతులతో కలిసి బైఠాయించారు. రైతుల పక్షాన ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. బుధవారం బాన్సువాడ నియోజకవర్గంలోని కోనాపూర్, హనుమాజీపేట్, సంగోజిపేట్, సంగ్రామ్ నాయక్ తండా, కదలాపూర్ తదితర గ్రామాల శివారుల్లో ఎండి పోతున్న పంటలను మోరిల్ శ్రీనివాస్ నాయకులు, రైతులతో కలిసి పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఎకరాకు రూ. 30 వేల నుంచి రూ.40 వేల వరకు పెట్టుబడి పెట్టిన రైతులు, పంటలు చేతికందకపోవడంతో తీవ్ర ఆందోళనలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**విద్యుత్ ఉంటే పంటలు గట్టెక్కేవి!**

వ్యవసాయానికి నిరంతర విద్యుత్ అందించి ఉంటే పంటలను కాపాడుకునే అవకాశం ఉండేదని మోరిల్ శ్రీనివాస్ పేర్కొన్నారు. వందల ఎకరాల్లో పంటలు నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని, రైతుల కష్టాలను ప్రభుత్వం వెంటనే గుర్తించాలని కోరారు. సంగోజిపేట్ సబ్‌స్టేషన్ పరిధిలో రైతులకు ఎన్ని గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నారంటూ ప్రశ్నించారు. రైతుల సమస్యలను పరిష్కరించే వరకు ప్రభుత్వం నిర్లక్ష్యం వహించకూడదని డిమాండ్ చేశారు.

**సిద్దాపూర్ రిజర్వాయర్ పూర్తయితే రైతులకు మేలు**

ఈ ప్రాంతంలోని ఎత్తయిన గ్రామాల శివారుల్లో రైతులు ప్రధానంగా వర్షాధారంపైనే పంటలు సాగు చేస్తున్నారని నాయకులు తెలిపారు. సుమారు పదేళ్ల క్రితం ప్రారంభమైన సిద్దాపూర్ రిజర్వాయర్ పనులు ఇప్పటికీ పూర్తికాక పోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. రిజర్వాయర్ నిర్మాణం పూర్తయి సాగునీరు అందుబాటులోకి వచ్చి ఉంటే రైతులు ఇలాంటి పరిస్థితులను ఎదుర్కోవాల్సి వచ్చేది కాదన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ 24 గంటల విద్యుత్ సరఫరా వంటి కార్యక్రమాలు చేపట్టారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు, ప్రస్తుతం పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

**పంట నష్టంపై తక్షణమే నివేదిక ఇవ్వాలి**

సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేయాలని, సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందజేసి అర్హులైన రైతులకు తక్షణమే పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని మోరిల్ శ్రీనివాస్ రావ్ కోరారు. రైతాంగాన్ని ఆదుకునే వరకు వారి సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు దుద్దాల అంజిరెడ్డి, భుజంగరావు, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, శివ సూరి, పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.





# పల్లంగూడలో సమగ్ర భూ సర్వే సదస్సు

**వాస్తవం : కాసిపేట**



మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని పల్లంగూడలో బుధవారం రోజు గ్రామ సర్పంచ్ దుస్స విజయ అధ్యక్షతన సమగ్ర భూ సర్వే సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పల్లంగూడ మరియు బుగ్గగూడ రైతులు మాట్లాడుతూ తమ భూములకు సరైన సరిహద్దులను తెలుపాలని, అదేవిధంగా 22ఎ నిషేధిత జాబితాలో పొరపాటున పడిన భూములను అందులోంచి తొలగించాలని, తమ లావని అస్సైన్డ్ భూములకు, మరియు సాగులో ఉండి పట్టాలు లేనటువంటి భూములకు పట్టాలు కల్పించి తమను అన్ని విధాల ఆదుకోవాలని కోరుతున్నామన్నారు. కాసిపేట మండల తాసిల్దార్ మాట్లాడుతూ తెలంగాణ సర్వే మరియు సరిహద్దుల చట్టం 1923, సెక్షన్( 5),(6) కింద ఈ గ్రామపంచాయతీలలో గల అన్ని భూములను రి సర్వే చేయడం జరుగుతుందని, కొన్ని భూములు 22 ఎలో ఉండడంవల్ల గ్రామ పంచాయతీలలో సరియైన అభివృద్ధి పనులు నిర్వహించ లేకపోతున్నా మని అన్నారు. అదేవిధంగా భూ సమస్యలు ఉన్నటు వంటి గ్రామాలలో సమగ్ర భూ సర్వే నిర్వహించి సమస్యలను పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ సమగ్ర భూ సర్వే సదస్సులో పల్లంగూడ మరియు బుగ్గ కూడా గ్రామ పంచాయితీ సర్పంచులు దుస్స విజయ,నవనందుల. పుష్పలత, ఉప సర్పంచులు శేఖర్ ముంద్రపు రాజన్న కోమటిచెను గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ కొడప.సంతారావు, ఆర్ ఆర్ రెవెన్యూ అధికారులు రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

### కరువులో క్రైస్తవ మిషనరీల సేవలను

# వివరించిన పుస్తకం ఆవిష్కరణ

**వాస్తవం : పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రాంతానికి చెందిన కలువరి సువార్త చర్చి సండే స్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బుధవారం పెద్దపల్లిలోని ఇండియా మిషన్ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె శాంతిరాజ్ రచించిన కరువులో క్రైస్తవ మిషనరీల కార్యాలు పుస్తకాన్ని మిషనరీ దంపతుల కుమార్తె సుశీల ధనుంజయ రెడ్డి ప్రార్థన చేసి ఆవిష్కరించారు. 18, 19వ శతాబ్దాల్లో భారతదేశంలో సంభవించిన కరువుల సమయంలో క్రైస్తవ మిషనరీలు చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాలను ఆధారాలతో ఈ పుస్తకంలో వివరించినట్లు రచయిత పల్లె శాంతిరాజ్ తెలిపారు. ఒకవైపు బ్రిటిష్ పాలనలో దేశ సంపద దోపిడీకి గురవుతున్న సమయంలో, మరోవైపు క్రైస్తవ మిషనరీలు భారతదేశ ప్రజల పట్ల సేవాభావంతో పలు సంస్థలను స్థాపించి సేవలందించారని పేర్కొన్నారు. కరువు సమయంలో అన్నదానం, పోషకాహారం అందించడంతోపాటు విద్యకు దూరమైన పిల్లలకు విద్యను అందించారని, ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఆసుపత్రులను నిర్మించారని రచయిత వివరించారు. వివిధ సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా మిషనరీలు ప్రజలకు చేసిన సేవలను ఈ పుస్తకంలో పొందుపరిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సండే స్కూల్ పూర్వ విద్యార్థులు తమ పాత జ్ఞాపకాలను, అనుభవాలను పంచుకున్నారు. కార్యక్రమంలో పాస్టర్లు కన్నూరి అశోక్, కన్నూరి శ్యామ్, మాజీ జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు దివాకర్, కాంగ్రెస్ నాయకుడు పెద్దెల్లి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

### బెజ్జంకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో

# సిబ్బందిని నియమించాలి

**మానకొండూర్ ఎమ్మెల్యే**
**డా. కవ్వంపల్లి సత్యనారాయణకు వినతి**
**ఏఐవైఎఫ్ బెజ్జంకి మండల కార్యదర్శి**
**దొంతర వేణి మహేష్ యాదవ్**

**వాస్తవం : బెజ్జంకి అక్టోబర్ 14**




బెజ్జంకి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది కొరతను తక్షణమే పరిష్కరించి, ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించాలని కోరుతూ బుధవారం ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణకు అఖిల భారత యువజన సమాఖ్య బెజ్జంకి మండల సమితి పక్షాన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి దొంతరవేణి మహేష్ మాట్లాడుతూ బెజ్జంకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పూర్తిస్థాయిలో వైద్య సిబ్బంది లేకపోవడంతో పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులే పేద ప్రజలకు ప్రధాన ఆధారమని, అలాంటి ఆసుపత్రుల్లో సిబ్బంది కొరత కారణంగా సరైన వైద్య సేవలు అందకపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఆసుపత్రిలో 24 గంటల వైద్య సేవలు అందించాల్సి ఉండగా అవసరమైన సిబ్బంది పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలతో పాటు ఇతర వైద్య సిబ్బంది పోస్టులను భర్తీ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఫార్మసిస్ట్, మెడికల్ సూపరింటెండెంట్ తదితర పోస్టులను భర్తీ చేసి ఆసుపత్రిలో అవసరమైన మందులు, వైద్య పరికరాలను అందుబాటులో ఉంచాలని కోరారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని, వైద్య సేవల్లో నిర్లక్ష్యం వల్ల సామాన్య ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ ప్రత్యేక చొరవ తీసుకొని సంబంధిత వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో మాట్లాడి ఖాళీ పోస్టులను తక్షణమే భర్తీ చేయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. బెజ్జంకి మండల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు అత్యవసర సమయాల్లో సైతం వైద్యం అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు అంతటి రాకేష్, కల్లూరి బాలమల్లు, బోనగిరి స్వామి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షిప్త సమాచారం

### ప్రభుత్వ ఆసుపత్రిలో

## కలెక్టర్ రాహుల్ శర్మకు ఎక్స్‌రే పరీక్షలు



**వాస్తవం : భూపాలపల్లి**

వాకింగ్ చేస్తుండగా అనుకోకుండా కాలు జారి ఫ్రాక్చర్ అయిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ బుధవారం భూపాలపల్లిలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఎక్స్‌రే పరీక్షలు చేయించుకున్నారు. చికిత్సలో భాగంగా ఆయన కోలుకుంటున్న తీరును పరిశీలించేందుకు వైద్యులు ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న వైద్య సేవలు, సదుపాయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో మానసిక ఆరోగ్య అవగాహన



**వాస్తవం : వేములవాడ**

వేములవాడ మండలం హన్మాజీపేటలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో బుధవారం సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒత్తిడిని ఎలా అధిగమించాలి, మానసిక ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలి, మాదకద్రవ్యాల దుర్వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు మరియు ఆరోగ్యంపై వాటి ప్రతికూల ప్రభావాల గురించి డాక్టర్ ప్రవీణ్ కుమార్ వివరించారు. మానసిక ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు సంకోచించకుండా వైద్య సహాయం పొందాలని సూచించారు. మానసిక ఆరోగ్య సహాయం కోసం టెలీ-మానస్ హెల్ప్‌లైన్ నంబర్ 14416 ను సంప్రదించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దివ్యశ్రీ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

### 18న

## సద్దుల బతుకమ్మ,ఫ్యామిలీ డే వేడుకలు

**వాస్తవం : రామగిరి :**



రామగుండం-3,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల ఆధ్వర్యంలో 18-10-2026 (ఆదివారం) సాయంత్రం 06:00 గంటల నుండి రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణం నందు "సద్దుల బతుకమ్మ,ఫ్యామిలీ డే వేడుకలు" నిర్వహించబడునని రామగుండం-3,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా అధికార ప్రతినిధి బి.సుదర్శనం ఒక ప్రకటన ద్వారా తెలి యజేశారు. ఈ వేడుకల్లో భాగంగా బతుకమ్మ ఆట- పాటలు నిర్వ హించడం కోసం తగిన ఏర్పాట్లు చేయడమే కాకుండా ఉత్తమంగా తీర్చిదిద్దిన బతుకమ్మలను ఎంపిక చేసి ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులతో పాటు 10 ప్రోత్సాహక బహుమతులు ప్రదానం చేయబడునని అన్నారు. ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులు,కాలనీ మహిళలు అధిక సంఖ్యలో బతుకమ్మలతో విచ్చేసి ఈ వేడుకలను జయప్రదం చేయవలసిందిగా కోరారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు. ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్లపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వివిధ శాఖల అధికారులు, పీఏసీఎస్ సెక్రటరీలు, ఐకేపీ, మెప్మా కేంద్రాల నిర్వాహకులు, వ్యవసాయ శాఖ అధికారులు, ట్యాబ్ ఎంట్రీ ఆపరేటర్లతో బుధవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ గ్రేడ్ ఏ రకం ధాన్యం క్వింటాలుకు రూ.2,461, సాధారణ రకానికి రూ.2, 441గా మద్దతు ధర ఉందని వెల్లడించారు. బీపీటీ 5204, ఆర్ ఎన్ ఆర్ 15408, హెచ్ ఎం టీ సోన, జై శ్రీరామ్, కే ఎన్ ఎం 1638, కే ఎన్ ఎం 7715, డబ్ల్యు జీ ఎల్ 44 సన్నవడ్ల రకాలకు ప్రభుత్వం క్వింటాలుకు అదనంగా రూ. 500 ఇస్తుందని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల్లో రేపటి నుంచి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని సూచించారు. అన్ని కేంద్రాల్లో తప్పనిసరిగా టెంట్లు, తాగు నీరు, విద్యుత్ వసతి కల్పించాలని, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తూకం వేసే యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా, తేమ శాతం 17 ఉండేలా చూసుకుని కేంద్రాలకు తరలించాలని సూచించారు.



నిబంధనల మేరకు రైతులు తమ ధాన్యాన్ని శుభ్రంగా తీసుకువచ్చి, మద్దతు ధర పొందాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలని, నిర్దేశించిన విధంగా కొనుగోళ్లు చేయాలని సూచించారు.రైతులకు టోకెన్లు ఇవ్వాలని, దాని ప్రకారం కొనుగోళ్లు చేయాలని సూచించారు. ఈ సారి ధాన్యం తరలించే అన్ని వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ సిస్టమ్ ఉంటుందని తెలిపారు. దీంతో వాహనాలు ఎక్కడ ఉన్నా తెలుసుకోవచ్చని స్పష్టం చేశారు. యాసంగి సీజన్లో ధాన్యం కొనుగోలు సజావుగా పూర్తి చేసేందుకు సహకరించిన ఆయా శాఖల అధికారులు సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఈ సీజన్లో రైతులకు ఉత్తమ సేవలు అందించి.. కొనుగోళ్ల ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేయాలని పిలుపు నిచ్చారు. ఈసమావేశంలో డీఆర్ డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, పౌర సరఫరాల శాఖ మేనేజర్ గోపాల్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, సహకార అధికారి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

### కరెంటు కోతలకు నిరసనగా

# బీజేపీ ఆధ్వర్యంలో రాస్తారోకో

## తహశీల్దార్‌కు వినతిపత్రం

వాస్తవం : చందుర్తి



భారతీయ జనతా పార్టీ చందుర్తి మండల శాఖ అధ్యక్షులు మొకిలే విజేందర్ ఆధ్వర్యంలో బుధవారం విద్యుత్తు కోతలకు నిరసనగా మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఆందోళన కార్యక్రమాన్ని పోలీసులు విరమింప చేశారు. చందుర్తి తహశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమం నిర్వహించి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా విజేందర్ మాట్లాడుతూ...విద్యుత్ సరిగా ఇవ్వలేక సాగునీరు అందక రైతుల పంటలు ఎండిపోతున్నాయని ,24గంటల నిరంతర విద్యుత్ చందుర్తి మండలంలోని అన్ని గ్రామాల లొ కరెంటు కష్టాలతో సరైన సమయానికి రాకపోవడం లో వోల్టేజ్ తక్కువ ఇవ్వడం వలన మోటర్లు స్టార్టర్లు వైరింగ్ కాలిపోవడం వలన రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. కావున  రాష్ట్ర ప్రభుత్వాన్ని 24 గంటల కరెంటు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను ఇప్పటివరకు నెరవేర్చకపోవడం విచారకరమన్నారు.చందుర్తి మండల కేంద్రంలో నీ వివిధ గొలుసుకట్టు చెరువులు నీళ్లు లేకపోవడంతో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తీవ్ర ఆర్థిక నష్టాలను చవిచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు అల్లాడి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు మార్త సత్తయ్య, మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లేశం, మూడపల్లి ముఖేష్, చిలుమల హనుమయ్య చారి పత్తిపాక శ్రీనివాస్, ఎగుమటి శ్రీనివాస్ రెడ్డి, మారుపాక దేవయ్య, హాజీమెరా రవి నాయక్,యువ మోర్చా మండల అధ్యక్షులు మోత్కుపల్లి రాజశేఖర్, కిషన్ మోర్చా అధ్యక్షులు చింతకుంట సాగర్, దళిత మోర్చా మండల అధ్యక్షులు పాటి సుధా కర్, మండల కార్యదర్శి, ఎగోలపు గణేష్, బుర్ల రెడ్డి, రాజు, సురేష్, జలగం శ్రీనివాస్, మేఘనరావు, పొన్నాల మహేందర్, వెంకటేష్, అయోధ్య పర్షాములు, రాజు, తిరుపతి, ఎల్లయ్య, నవీన్, కృష్ణ స్వామి, సింగం రాకేష్, ప్రమోద్, శేఖర్, రంబాబు, తదితరులు, కార్యకర్తలు పాల్గొన్నారు,

# దుర్గాభవాని అమ్మవారిని దర్శించుకున్న గుండారపు కృష్ణారెడ్డి

వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని దుర్గాభవాని సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గాభవాని అమ్మవారిని రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు, ప్యాక్స్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారికి కట్నకానుకగా రూ. 10,116 నగదును సమర్పించారు. అనంతరం గుండారపు కృష్ణారెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో దుర్గాభవాని సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.



## గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన విద్యార్థులు



వాస్తవం : రామగిరి:

హైదరాబాద్‌లో 1,212 మందితో జరిగిన కరాటే ప్రదర్శనలో పాల్గొని ప్రపంచ గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన రామగిరి మండల విద్యార్థులు లొంకాకేసరం మాజీ సర్పంచ్  ఎండి.మంజూర్ మనుమరాలు మహమ్మద్ ఆఫిఫా ఫాతిమా,ఎర్ల రిషికేశ్ వీరికి నేడు రామగిరి ఎస్.ఐ చేతుల మీదుగా తల్లిదండ్రుల సమక్షంలో గిన్నిస్ సర్టిఫికెట్లు అందజేశారు.శిక్షణ ఇచ్చిన ద్రోణాచార్య స్పోర్ట్స్ అకాడమి కల్వచర్ల కరాటే మాస్టర్ మారుపాక సంపత్‌కు చిన్నారుల తల్లిదండ్రులకు అభినందనలు తెలియచేసారు.

# వ్యవసాయ భూమిలోని ప్లాట్లు కొనుగోలు చేయొద్దు

### అధికారులు బోర్డు ఏర్పాటు



వాస్తవం : అందోల్

అందోల్ మండల పరిధిలోని పోసానిపేట శివారులోని వ్యవసాయ భూమిలో ప్లాట్లు కొనుగోలు చేయొద్దు అంటూ అధికారులు బోర్డులు ఏర్పాటు చేశారు. గ్రామ శివారులోని సర్వే నెంబర్ 255 లోని మూడు ఎకరాల ఎనిమిది గంటలను ప్రభుత్వ నిబంధనలకు ప్లాటు చేసి విక్రయాలు జరిపారు. ఈ భూమిని నాన్ అగ్రికల్చర్ ల్యాండ్ గా మార్పు చేయకుండానే గ్రామపంచాయితీ అనుమతులు లేకుండానే ప్లాట్లుగా చేసి అధికారులను తప్పుదో వపట్టించి అడ్డ గోలుగా విక్రయాలు జరిపి సొమ్ము చేసుకుంటున్నారు. అంతేకాకుండా కొందరు గ్రామపంచాయతీ పర్మిషన్ లేకుండానే నిర్మాణాలు చేపట్టారు. ఈ విషయం పై కలెక్టర్ పంచాయత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా ఈ భూమిలో ఎలాంటి రిజిస్ట్రేషన్లు చేయకూడదని సబ్ రిజిస్టర్ అధికారులకు కూడా ఆదేశాలు జారీచేశారు. ఇంకా ఎవరైనా ప్రజలకు తెలియాలని అధికారులు బోర్డు కూడా ఏర్పాటు చేశారు. ప్రజలు ఈ భూమిపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

# రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించాలి

### చైర్మన్ గాజుల మహేష్



వాస్తవం : శంకరపట్నం

శంకరపట్నం మండలం మెట్‌పల్లి ప్రాథమిక వ్యవ సాయ సహకార పరపతి సంఘం పరిధిలోని ఆము దాలపల్లి, మెట్టుపల్లి, లింగాపూర్, కొత్తగట్టు, గొల్లపల్లి, కన్నాపూర్, మొలంగూర్ గ్రామాల్లో బుధవారం ముందస్తుగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు సొసైటీ చైర్మన్ గాజుల మహేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని సూచించారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని విక్రయించి లబ్ధి పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఈఓ సదయ్య, సింగిల్ విండో డైరెక్టర్లు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు వరాల జల్లు

**ఐఎన్టియుసి జనరల్ సెక్రటరీ**
**డా.జనక్ ప్రసాద్ కృషి ఫలితం**
**వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి**

**వాస్తవం : రామగిరి:**



సింగరేణి కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా ఐఎన్టియుసి నిరంతరం చేస్తున్న కృషికి సానుకూల ఫలితాలు లభిస్తున్నాయని ఐఎన్టియుసి ఆర్జి త్రీ,ఏపీఏ ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి ఓసిపి టులో పిట్ సెక్రెటరీ రామిండ్ల మనోహర్ ఆధ్వర్యంలో జరిగిన పాలాభిషేకం కార్యక్రమంలో పేర్కొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సింగరేణి కార్మికులకు పలు కీలక ప్రయోజనాలను ప్రకటించడం హర్షణీయమని తెలిపారు. ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్,మినిమం వేజ్ బోర్డు చైర్మన్ డా.జనక్ ప్రసాద్ నాయకత్వంలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేసిన కృషి ఈ ఫలితాలకు దోహదపడిందని పేర్కొన్నారు.సింగరేణి కార్మికులకు 34 శాతం లాభాల వాటా,కాంట్రాక్టు కార్మికులకు 5,500 ఆర్థిక ప్రయోజనం,1,754 కోట్ల లాభాల్లో భాగంగా ఒక్కో కార్మికుడికి సగటున సుమారు 1,54,000 అందే అవకాశం,సొంత ఇంటి పథకం అమలు దిశగా చర్యలు,పెర్క్స్ పై ఆదాయపు పన్ను మిన హాయింపు అంశం, మారుపేర్ల సమస్య పరిష్కారం, అధికారులకు పి ఆర్ పి చెల్లింపు వంటి అంశాలు కార్మికులకు ప్రయోజనకరమని తెలిపారు.అలాగే డిస్మిస్ అయిన కార్మికులకు వన్‌టైమ్ సెటిల్‌మెంట్ ద్వారా తిరిగి ఉద్యోగంలోకి వచ్చే అవకాశం,పెండింగ్ డిపెండెంట్ ఉద్యోగాలకు 15 రోజుల్లో నియామక పత్రాల పంపిణీకి చర్యలు,ఏరియా ఆసుపత్రుల్లోనే మెడికల్ ఇన్వాలిడేషన్ ప్రక్రియ,ఆసుపత్రుల అభివృద్ధి వంటి అంశాలు కార్మికుల సంక్షేమానికి దోహదపడతాయని అన్నారు. ఈ ప్రయోజనాల పట్ల కృతజ్ఞతగా అక్టోబర్ 14న అన్ని మైన్ డిపార్ట్‌మెంట్లలో పాలాభిషేక కార్యక్రమాలు నిర్వహించామని, అనంతరం సెంటినరీ కాలనీలోని ఐఎన్టియుసి కార్యాలయంలో ప్రెస్‌మీట్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ,తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘాల వైఖరిపై కోట రవీందర్ రెడ్డి విమర్శలు చేశారు.సింగరేణి కార్మికుల సంక్షేమం,సంస్థ భవిష్యత్తుకు సంబంధించిన అంశాల్లో ఆయా సంఘాల ఆలోచనా విధానం,కార్యాచరణపై కార్మికులు ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఇప్పటికైనా కార్మికుల ప్రయోజనాలకు ప్రాధాన్యతనిస్తూ తమ వైఖరిలో మార్పు తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ నాయకులు ఎల్లంకి రామారావు, ఉయ్యాల కుమారస్వామి,బిక్ష నాయక్,పిట్ సెక్రటరీలు రామిండ్ల మనోహర్,కే ఎన్ చారి, నాయకులు దుండే రాజేందర్, గిరవేణి కొమురయ్య,బుద్దే సదానందం,వీరగోని లక్ష్మయ్య,బుచ్చయ్య,వెంకన్న,ధర్మేందర్, నెల్సన్ పాటిల్,పిట్టల అంజయ్య,జువ్వాజీ అంజి,రాళ్లబండి రవీందర్,కోటిలింగం, ప్రభాకర్,సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్ల దరఖాస్తుల పరిశీలన



**వాస్తవం : ముధోల్**

ముధోల్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడి టీచర్ల భర్తీకి సంబంధించిన అభ్యర్థుల దరఖాస్తుల పరిశీలన బుధవారంతోముగిసినట్లు సీడీపీవో రాజశ్రీ తెలిపారు. ముధోల్ ప్రాజెక్ట్ పరిధిలోని లోకేశ్వరం, బాసర, తానూర్, ముధోల్ మండలాల్లో 12 అంగన్వాడి టీచర్ల ఖాళీలకు గాను 262 దరఖాస్తులు రాగా వాటిని పరిశీలించినట్లు సిడిపిఓ పేర్కొన్నారు. ఈ దరఖాస్తులను ఈనెల 8వ తేదీ నుండి 14 తేదీ వరకు వచ్చిన దరఖాస్తులను స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో ఈరోజు ఎలాంటి అవకతవకలు లేకుండా పరిశీలించడం జరిగిందన్నారు. 12 అంగన్వాడి టీచర్లకు 262 దరఖాస్తులు రాగా 70 మంది అభ్యర్థులు గైరాజరైనట్లు పేర్కొన్నారు. వీరికి శుక్ర శనివారాల్లో ముధోల్ ఐసిడిఎస్ కార్యాలయంలో హాజరుకావాలని కోరారు. తుది జాబితా తయారుచేసి జిల్లా అధికారులకు పంపించనున్నట్లు వెల్లడించారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



**వాస్తవం : ముధోల్**

బైంసా-బాసర జాతీయ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందింది. ముధోల్ సీఐ రవీందర్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం నిజామాబాద్ జిల్లా బోధన్ మండలంలోని కల్దుర్తి గ్రామానికి చెందిన లక్ష్మి (68) అనే మహిళ బైంసా మండలంలోని కోతుల్ గాం గ్రామంలో సోదరుని ఇంటికి వెళ్ళింది. తిరుగు ప్రయాణంలో ముధోల్‌లోని హెచ్ పి పెట్రోల్ బంక్ వద్ద బస్సు కోసం రోడ్డు దాటుతుండగా ఆకస్మాత్తుగా లారీ ఢీకొనడంతో లక్ష్మి తీవ్రంగాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందింది. మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి బాసర మండలానికి వెళ్తుండగా రోడ్డు ప్రమాదంపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు ఎస్సై బిట్ల పెర్సిస్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలికి కుమార్తె, కుమారుడు ఉన్నారు.

# చట్టవ్యతిరేక కార్యకలాపాలపై చర్యలు

**గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో**
**కమ్యూనిటీ కాంటాక్ట్**

**వాస్తవం : గోదావరిఖని ప్రతినిధి**



పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కేకే నగర్ ప్రాంతంలో గోదావరిఖని టూ టౌన్ సీఐ ప్రసాద్ రావు ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రాంతంలో కొందరు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు అందిన సమాచారం మేరకు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. గుడుంబా తయారీకి ఉపయోగించే 200 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో 50 ద్విచక్ర వాహనాలను పరిశీలించి, నంబర్ ప్లేట్లు, సరైన పత్రాలు, ఇన్సూరెన్స్ లేని వాహనాలకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా సీఐ ప్రసాద్ రావు మాట్లాడుతూ గంజాయి,ఇతర మాదకద్రవ్యాల వినియోగం,నిల్వ, సరఫరా,అక్రమ రవాణా,విక్రయం, సేవనం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. గంజాయి,ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాల్లో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ప్రమేయం ఉన్న వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.స్క్రాప్ దొంగతనాలు, పారిశ్రామిక సంస్థలు, ప్రభుత్వ,ప్రైవేట్ ఆస్తుల చోరీలు, దొంగిలించిన స్క్రాప్‌ను కొనుగోలు చేయడం,నిల్వ చేయడం,రవాణా చేయడం, విక్రయించడం వంటి నేరాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఉంచామని తెలిపారు.ఇలాంటి నేరాలకు పాల్పడే వారిని గుర్తించి కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే, ప్రజలను భయాందోళనలకు గురిచేసే చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.అలాగే మహిళల భద్రత, సైబర్ మోసాల నివారణ, సామాజిక మాధ్యమాల వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,ట్రాఫిక్ నిబంధనలు, డయల్-112 సేవలు,గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించారు.నేరాల నివారణ, నేరస్థుల గుర్తింపులో సీసీ కెమెరాల ప్రాధాన్యతను వివరించి,ప్రతి కాలనీ, నివాస ప్రాంతంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ప్రజల భాగస్వామ్యంతో శాంతిభద్రతలను పరిరక్షించడం, పోలీసులకు మరియు ప్రజలకు మధ్య సత్సంబంధాలను మరింత బలోపేతం చేయడమే కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యమని సీఐ తెలిపారు.





జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190
వాస్తవం

# జంతు సంరక్షకులు జూ పార్కుకు గుండెకాయ లాంటివారు



వన్యప్రాణుల సంరక్షణపై
మూడు రోజుల శిక్షణ కార్యక్రమం : సునీత ఎం. భగవత్

వాస్తవం : రాజేంద్రనగర్

జంతు సంరక్షకులు జూ పార్కుకు నిజమైన గుండెకాయ లాంటి వారని వారి అంకితభావం వల్లే జూ నిర్వహణ విజయవంతం అవుతుందని తెలంగాణ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వైస్ చైర్ పర్సన్, ఎండి సునీత ఎం.భగవత్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నెహ్రూ జూలాజికల్ పార్కులో జంతు సంరక్షకులకు మూడు రోజుల శిక్షణా శిబిరం ప్రారంభోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భూపాల్ కు చెందిన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్ మేనేజ్మెంట్ డైరెక్టర్ కె. రవిచంద్రన్, జూ పార్క్ క్యూరేటర్ జె. వసంత తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సునీత ఎం. భగవత్ మాట్లాడుతూ... వన్య ప్రాణుల సంరక్షణ విషయంలో జంతు సంరక్షకుల అంకితభావం, చొరవ, నిబద్ధతతోనే జూ పార్కుల నిర్వహణ సాధ్యమవుతుందని చెప్పారు. ప్రతి అంశంలోనూ వన్యప్రాణులతో మొదటగా పరిచయం అయ్యేది జంతు సంరక్షకులేనని అన్నారు. జూలోని జంతువులకు ఎలాంటి అసౌకర్యం, ఇబ్బందులు కలిగినా మొదటగా గుర్తించి సరి చేసేది వారేనని పేర్కొన్నారు. వెటర్నరీ కేర్



అండ్ క్లోజర్ మేనేజ్మెంట్, సేఫ్టీ ప్రోటోకాల్స్ వంటి ప్రాంతాల్లో ఆచరణాత్మక నైపుణ్యాలను జంతు సంరక్షకులలో బలోపేతం చేస్తూ అవగాహన కల్పించడానికి ఈ శిక్షణా కార్యక్రమం రూపొందించబడిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ నవీన్ కుమార్, సెంట్రల్ జూ అథారిటీ న్యాయాధికారి రితికా ప్రసాద్, జూ డిప్యూటీ క్యూరేటర్ జె. మురళీధర్, జూ అధికారులు పి. శ్రీనివాస్ రెడ్డి, నజియా తపస్సుమ్, లక్ష్మణ్, మోహన్ రెడ్డి, కరుణాకర్, హేమ, హెచ్. ఎం. హనీఫుల్లా, దీపక్ తరుణ్, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రీ-సర్వేపై అపోహలు వీడి ప్రజలు సహకరించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వాస్తవం : వరంగల్ జిల్లా ప్రతినిధి

పర్వతగిరి మండలం గోపనపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన భూముల రీ-సర్వే అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని, రీ-సర్వేపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగిస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూముల రీ-సర్వే ప్రక్రియ ద్వారా భూముల సరిహద్దులు, విస్తీర్ణం, భూ రికార్డుల కోసం వివరాల్లో స్పష్టత, పారదర్శకత పెరుగుతాయని తెలిపారు. రీ-సర్వేపై ఎలాంటి అపోహలకు గురికాకుండా రైతులు, భూ యజమానులు ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని అధికారులకు సహకరించాలని సూచించారు. భూములకు సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, రికార్డుల్లో ఏవైనా తప్పులు లేదా అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ ఈ సంద



ర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్ కిషోర్ కుమార్, ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి శ్రీనివాసరావు, వరంగల్ ఆర్డీవో సుమ, పర్వతగిరి తహసిల్దార్ వెంకటస్వామి, గోపనపల్లి సర్పంచ్ నాంపల్లి విజయ, అనంతరం సర్పంచ్ తోట శ్రీలత, సంబంధిత అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దసరా వేడుకలకు మాజీ మంత్రికి ఆహ్వానం

వాస్తవం : రాజేంద్రనగర్

వి ఆర్ 4 సహాయోగ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీన దసరా వేడుకలలో భాగంగా పలు సాంస్కృతిక వేడుకలను నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డికి ట్రస్టు సలహాదారుడు దిలీప్ కక్కడ్, మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణరావు ఆహ్వాన లేఖను అందించారు. రాజకీయాలకు అతీతంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలను, పలు సంఘాల పెద్ద



లను ఆహ్వానిస్తున్నామని నిర్వాహకులు తెలి పారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి హరినాథ్ రెడ్డి, సభ్యురాలు నూకల మంజుల పాల్గొన్నారు.

## శ్రీ దుర్గాదేవి బోనాల పండుగ



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో బుధవారం సాయంత్రం శ్రీ దుర్గా దేవికి బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండపంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గాదేవికి భక్తులు ఇంటికో బోనంతో డప్పులచప్పుళ్ళు దాయతమ్ముల దండకాలతో ఊరేగింపుగా వచ్చి నైవేద్యం సమర్పించి మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ దూది మనీషా-శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాచర్ల గొల్లపల్లిలో దారుణ హత్య?

వాస్తవం : ఎల్లారెడ్డిపేట



ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి గ్రామంలో బుధవారం సాయంత్రం దారుణ హత్య జరిగినట్లు స్థానికులు తెలిపారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఇద్దరు వ్యక్తుల మధ్య తలెత్తిన గొడవ తీవ్ర రూపం దాల్చడంతో పవన్ సింగ్ అనే యువకుడు హత్యకు గురైనట్లు సమాచారం. సమాచారం అందుకున్న ఎల్లారెడ్డిపేట పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. హత్యకు గల కారణాలు, ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. నిందితుడి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టినట్లు సమాచారం. పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తు అ నంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.

## అభివృద్ధి పనులను పరిశీలించిన గోంటి సాయినాథ్ యాదవ్



వాస్తవం : జూబ్లీహిల్స్

అభివృద్ధి పనులు శూన్యంగా తొంగి చూస్తున్న బస్తీలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి. నవీన్ యాదవ్ ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి వారి ఆదేశాల మేరకు అభివృద్ధి పనులు సంబంధిత అధికారుల ద్వారా చకచకా సాగుతున్నాయి. విషయానికొస్తే జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే వల్లాల నవీన్ యాదవ్ , ఆదేశాల మేరకు, ఎల్లారెడ్డిగూడ పీజేఆర్ కమ్యూనిటీ హాల్ ఎదురుగా ఉన్న గేటు సమీపంలోని ఎలక్ట్రికల్ పోల్స్ తొలగింపు సంబంధిత అధికారుల సమక్షంలో కిందిస్థాయి సిబ్బందిచే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక సమస్యలపై అవగాహన ఉన్న గోంటి సాయినాథ్ యాదవ్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ డీసీసీ కార్యదర్శి కొమ్ము మోహన్ బాబు (చిన్నబాబు) , హరి, ప్రసాద్, జావిద్, షేక్ అహ్మద్, రాము గౌడ్, గోంటి విక్రం యాదవ్ ( ఓబిసి డిపార్ట్మెంట్ రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్, జిహెచ్ఎంసి ఇంచార్జ్), గోంటి సురేందర్ యాదవ్, డివిజన్ కి సంబంధించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడమే లక్ష్యం

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే**

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**



రాజన్న సిరిసిల్ల జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, పెండింగ్ కేసుల త్వరితగతిన పరిష్కారం, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి పోలీస్ అధికారి సమర్థవంతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశించారు.బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులతో నిర్వహించిన నేర సమీక్ష సమావేశంలో పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసుల పురోగతిని సమీక్షించారు. ఆయా కేసుల్లో నిందితుల అరెస్ట్, దర్యాప్తు పురోగతి, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్ షీట్ దాఖలు తదితర అంశాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ, ప్రతి కేసులో నిర్ణీత కాలవ్యవధిలో దర్యాప్తు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ.. ప్రతి పోలీస్ అధికారి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ నిబద్ధతతో, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులపై శాఖాపరమైన చర్యలు తప్పవని,అదే సమయంలో సమర్థవంతంగా, బాధ్యతాయుతంగా పనిచేసే అధికారులకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని,అవసరమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలన్నారు.దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.నిమజ్జన శోభాయాత్ర ముగిసే వరకు ఉత్సవ నిర్వాహకులు, కమిటీ సభ్యులతో సమన్వయం చేసుకుంటూ శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా చూడాలని సూచించారు.ఈ సమావేశంలో డిఎస్పీలు నాగేంద్రచారి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, సి.ఐ లు, ఎస్.ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# హై మాస్ లైట్లు ప్రారంభం



**వాస్తవం : చందుర్తి**

బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ దూది మనీషా-శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం హై మాస్ లైట్లు ప్రారంభించారు. రైతు వేదిక సమీపంలోని జంక్షన్ తో పాటు, గ్రామంలోని ముఖ్య కూడలి వద్ద ఏర్పాటుచేసి హై మాస్ లైట్లు ప్రారంభించారు. బతుకమ్మ తిప్ప రోడ్డుకు మట్టితో చదువు చేశారు. లైట్లు ఏర్పాటు చేశారు. బతుకమ్మ, దసరా పండుగకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ ప్రవీణ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రముఖులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతులు ఆరుతడి పంటలను సాగు చేయాలి

**ఆదాయాన్నిచ్చే పంటలపై దృష్టి సారించాలి**

**ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

**వాస్తవం : బెజ్జంకి**



మారుతున్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు. బుధవారం బెజ్జంకి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ప్రవీణ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ పసిఫిక్ మహాసముద్ర ఉపరితల ఉష్ణోగ్రతల్లో చోటుచేసుకుంటున్న మార్పుల కారణంగా ఎల్‌నినో ప్రభావం ఏర్పడే పరిస్థితులు ఉన్నాయని, దీని ప్రభావంతో రానున్న రోజుల్లో వర్షపాతం, నీటి లభ్యతలో మార్పులు చోటుచేసుకునే అవకాశాలున్నాయని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో రైతు లు ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలని, నీటిని వృథా చేయ కుండా పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. వరి సాగుపై మాత్రమే ఆధారపడకుండా, ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలని కోరారు. ముఖ్యంగా తక్కువ నీటితో సాగు చేయగ లిగే, అధిక ఆదాయాన్ని అందించే కూరగాయల పంటల సాగును ప్రోత్సహించుకోవాలని సూచించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు మెరుగైన ఆదాయం పొందే అవకాశం ఉంటుందని వివరించారు. అధికారులు, సర్పంచులు రైతులకు ఆరుతడి పంటలు సాగు చేసేందుకు ప్రోత్సహించాలని సూచించా రు. తెలంగాణలో జల విద్యుత్ ఉత్పత్తి కావడంలేదని విద్యుత్ కొరత వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలను సోలార్ విద్యుత్తు ప్లాంట్ ను ఏర్పాటు చేసుకునేందుకు అధికారులు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా శాఖల అధికారులు, సర్పంచులు పాల్గొన్నారు.

**మిషన్ భగీరథ నీరు రావడం లేదు....**

**బెజ్జంకి సర్పంచ్ బొల్లం శ్రీధర్**

గత పది రోజులుగా బెజ్జంకి మండల కేంద్రానికి మిషన్ భగీరథ నీరు రావడంలేదని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లారు. గత పది రోజులుగా సాంకేతిక కారణాలవల్ల చిన్నచిన్న మరమ్మత్తులు చేపట్టి పూర్తి చేశామని రేపటినుండి బెజ్జంకి మండల కేంద్రానికి మిషన్ భగీరథ నీరు సరఫరా అవుతుందని ఆర్డబ్ల్యూఎస్ ఏఇ స్పష్టం చేశారు. మండలంలోని ఆర్డబ్ల్యూఎస్ రోడ్లు గుంతలమయంగా మారాయని మరమ్మతులు చేపట్టాలని కల్లేపల్లి సర్పంచ్ బిగుళ్ళ మోహన్ ఎమ్మెల్యే కవ్వంపల్లి దృష్టికి తీసుకరాగా రోడ్ల మరమ్మతుల కోసం కాంట్రాక్టర్లు ఎవరు ముందుకు రావడం లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. మండలంలోని నూతనంగా అంగన్వాడి భవనాలను నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు.

# జాతికి దిక్సూచి భారత రాజ్యాంగం



**వాస్తవం : హుస్నాబాద్ :**

మత, కుల, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించి దేశభక్తిని చాటేలాగా చేసేదే భారత రాజ్యాంగం అని, ఇదే జాతికి దిక్సూచి అని రాజ్యాంగ పరిరక్షణ చైతన్య వేదిక హుస్నాబాద్ మండల అధ్యక్షుడు మేకల వీరన్న యాదవ్ అన్నారు. 1956 అక్టోబర్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహారాష్ట్రలోని నాగపూర్ లో ఉన్న దీక్షా భూమిలో బౌద్ధ మతాన్ని స్వీకరించిన దినాన్ని పురస్కరించుకొని హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో దమ్మ దీక్షా దివస్ నిర్వహించారు. నాగపూర్ లో లక్షలాదిమంది అనుచరులతో బౌద్ధ ధర్మాన్ని స్వీకరించి ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఈ సందర్భంగా మేకల వీరన్న యాదవ్ మాట్లాడుతూ, అంబేద్కర్ సమానత్వ సందేశాన్ని చాటారని చెప్పారు. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అయిన భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యానికి బలమైన పునాదులు అని పేర్కొన్నారు. అంబేద్కర్‌తో పాటు సుమారు 3.5 లక్షల నుంచి 5 లక్షల వరకు బౌద్ధ మతాన్ని స్వీకరించిన సందర్భంగా ఈ మత మార్పిడి తన అనుచరులకు సామాజిక సమానత్వం కోసమేనని చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి, జన జాగృతి కళా సమితి అధ్యక్షుడు, బీఆర్ఎస్ నాయకులు, యాదవ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు, రాజ్యాంగ పరిరక్షణ చైతన్య వేదిక అక్కన్నపేట మండల అధ్యక్షుడు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఓటు నమోదుపై ఆర్ఎస్పీ ఫౌండేషన్ అవగహన

**వాస్తవం : మాడుగుల**




ఆరెస్పీ ఫౌండేషన్ అధ్వర్యంలో ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమాన్ని మాడ్గుల మండల కేంద్రంలో బుధవారం నిర్వహించారు. అక్టోబర్ 31 2023 లోపు డిగ్రీ కానీ డిప్లొమా కానీ పాస్ అయిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అర్హులని, గతంలో ఓటు హక్కు వున్నా ఈసారి మళ్ళీ కొత్తగా ఓటు రిజిస్టర్ చేసుకోవాలని, అర్హులైన ఏ ఒక్కరు ఓటు హక్కు కోల్పోవద్దని ఫౌండేషన్ బోర్డు డైరెక్టర్ అశ్విన్ కుమార్ అన్నారు, ఈ కార్యక్రమంలో బోర్డు సభ్యులు బండగళ్ల చందు,కొమ్ము కిరణ్ కుమార్, కోఆర్డినేటర్ రాము తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ బ్లాక్ వాయిస్ ఫౌండర్ శ్రీధర్ గోవిందు ప్రారంభించగా, బ్రాహ్మణపల్లి సర్పంచ్ కోరుకొరు తిరుపతి, బిఆర్ఎస్ మండల నాయకుడు గ్యార వెంకటయ్య,తెలంగాణ బ్లాక్ వాయిస్ ప్రధాన కార్యదర్శి పల్లేటి వరుణ్, గుండాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణాదేవిగా కట్టమైసమ్మ

**బుద్వేల్ టీచర్స్ కాలనీలో భక్తుల సందడి**

**వాస్తవం : రాజేంద్రనగర్**



అమ్మవారి నామస్మరణతో మార్మోగుతున్న కట్ట మైసమ్మ ఆలయం. భక్తుల రాకతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న ఆలయ ప్రాంగణం. రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ టీచర్స్ కాలనీలోని శ్రీశ్రీశ్రీ కట్ట మైసమ్మ దేవాలయంలో శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తి పారవశ్యంతో ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో మూడో రోజు అమ్మవారు శ్రీ అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న పోతురాజు రామకృష్ణ జ్యోతి దంపతులు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పూజలు నిర్వహించి,తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు తాళ్లపాక సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గండిపేట మండలం టియుడబ్ల్యూ (ఐజెయు)కార్యనిర్వాహక కార్యదర్శి, ఏడబ్ల్యూఏ కమిటీ సభ్యులు, రాజేంద్రనగర్ నియోజకవర్గ రిపోర్టర్, పోతురాజు రామకృష్ణ, జ్యోతి దంపతులు, శ్రీ కొండ లక్ష్మణ్ ఉద్యానవన వర్సిటీ నాన్ టీచింగ్ అసోసియేషన్ అధ్యక్షులు పోతురాజు యాదయ్య, విజయలక్ష్మి దంపతులు వారి కుటుంబ సభ్యులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రగడమ్‌పల్లి శ్రవణ్ కుమార్, టీచర్స్ కాలనీ అధ్యక్షుడు నందిగామ నరసింహ, శ్రీనివాస సేవా సమితి అధ్యక్షుడు పెండ్యాల సాయి మాలిక్, బాలు, సురేష్, రాజేందర్ కుమార్, రాజేందర్ పాండే, సాయి కుమార్, ఒగిరాల హరికృష్ణ, శివ, స్థానిక బస్తీవాసులు, భక్తులు పాల్గొన్నారు.

# కోనరావుపేట ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక



**వాస్తవం : కోనరావుపేట**

కోనరావుపేట మండల ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవ ఎన్నిక నిర్వహించారు.కోనరావుపేట మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం గౌరవ అధ్యక్షులుగా రొక్కం దేవరెడ్డి, మండల అధ్యక్షులుగా మల్యాల ప్రసాద్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా చీటి కల్యాణ్ రావు, దండు దేవేందర్, మందాల సంజీవ్, ప్రధాన కార్యదర్శిగా దుంపేట నాగరాజ్, సంయుక్త కార్యదర్శులుగా గండి నరేష్, సాసాల సురేష్,కోశాధికారిగా మిర్యాల కిషన్, ముఖ్య సలహాదారులుగా దప్పుల కరుణాకర్ , జొన్నల రాజేందర్,కార్యవర్గ సభ్యులుగా తడక శ్రీనివాస్, మంగళగిరి శ్రీనివాస్, సాసర్ల గంగాధర్, తాళ్లపెల్లి దిలీప్, యెల్ల శ్రీనివాస్, అన్నబోయిని సురేష్, దప్పుల నరేష్ ,కార్య వర్గ సభ్యులుగా ఎంపికయ్యారు.స్థానికంగా జర్నలిస్టుల ఐక్యతను బలోపేతం చేస్తూ, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో ప్రెస్ క్లబ్ కీలక పాత్ర పోషించాలని నూతన కార్యవర్గాన్ని సూచించారు.

# ఎస్.జీ.ఎఫ్ క్రికెట్‌లో ప్రతిభ కనబర్చిన సాక్షిత్

**వాస్తవం : రామగిరి:**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన పల్లె సాక్షిత్ రావు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రికెట్ పోటీలలో ప్రతిభ కనబరిచారు.పెద్దపల్లి జిల్లా ఎన్.టీ.పీ.సీలో ఎస్.జీ.ఎఫ్ క్రికెట్ పోటీలు జరిగాయి. పెద్దపల్లి జిల్లా అండర్-17 కెప్టెన్ గా వ్యవహరిస్తున్న సాక్షిత్ రావు,కమాన్‌పూర్ జూనియర్ కళాశాల మొదటి సంవత్సరం చదువుతున్నాడు.కరీంనగర్ జట్టుపై 2 ఓవర్ల వేసి,3 వికెట్లు తీసి,7 పరుగులు ఇచ్చాడు. ఒక్క రన్ అవుట్ చేశారు.సాక్షిత్ రావు ను ఎస్.జీ.ఎఫ్ పెద్దపల్లి జిల్లా సెక్రటరీ కనుకుంట్ల.లక్ష్మన్,మాజీ సెక్రటరీ కొమురోజు శ్రీనివాస్,కోచ్ ఎం.సుదేశ్,సురేష్ అకాడమీ కోచ్ ఎం.సురేష్, హేమంత్,అనిల్ రెడ్డి లు అభినందించారు.

# శ్రీ సాయి ఎస్.వై. నగర్‌లో సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలకు త్వరలో పరిష్కారం

**త్వరలో పనులు ప్రారంభం**
**కాలనీవాసులకు మాజీ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ హామీ**



**వాస్తవం : మేడిపల్లి :** శ్రీ సాయి ఎస్.వై. నగర్ కాలనీలో నెలకొన్న సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలకు త్వరలో పరిష్కారం లభించనుంది. కాలనీలోని లింకు రోడ్లలో సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు సర్వే నంబర్లు 68, 69లోని లేఅవుట్‌లో డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు త్వరలోనే పనులు ప్రారంభమయ్యేలా కృషి చేస్తానని మాజీ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ తెలిపారు.మంగళవారం ఉదయం 8 గంటలకు శ్రీ సాయి ఎస్.వై. నగర్ కాలనీలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని, మార్నింగ్ వాకింగ్ సందర్భంగా కాలనీవాసులతో మాట్లాడారు. కాలనీలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి, పనులు ముందుకు సాగేలా చర్యలు తీసుకున్నందుకు కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మైనారిటీ ప్రెసిడెంట్ షేక్ అక్బర్, కాలనీ అధ్యక్షుడు కాంతా రెడ్డి, కాలనీ పెద్దలు బాలకృష్ణారెడ్డి, సత్తయ్య, మునీర్, సూర్యప్రకాష్ రావుతో పాటు పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు. కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి కృషి చేసి, సమస్యల పరిష్కారానికి చొరవ చూపిన మాజీ డిప్యూటీ మేయర్ కొత్త కిషోర్ గౌడ్‌కు కాలనీవాసుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. డ్రైనేజీ పనులు కూడా త్వరగా ప్రారంభించి, కాలనీ అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు.

# అర్హులైన ప్రతి పట్టభద్రుడూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

**తోటకూర వజ్రేష్ యాదవ్**

**వాస్తవం : మేడిపల్లి :**



హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్ నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మేడి పల్లి డివిజన్‌లో పీర్జాది గూడ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ బుచ్చి యాదవ్ చేపట్టిన పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన ప్రతి పట్టభద్రుడు తన ఓటు హక్కును వినియోగించుకునేలా ఓటరు నమోదు ప్రక్రియపై విస్తృత అవగాహన కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, మాజీ డిప్యూటీ మేయర్ శివ గౌడ్, ఉప్పల్ డిపో వర్క్ షాప్ అధ్యక్షులు దర్గా దయాకర్ రెడ్డి పాల్గొన్నారు

## ఘట్కేసర్ సర్కిల్ పోచారం డివిజన్‌లో

# ఇందిరమ్మ ఇండ్ల టవర్స్‌కు శంకుస్థాపన



**480 ఫ్లాట్ల నిర్మాణం.. రూ.43.20 కోట్లతో ప్రాజెక్టు**
**పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్**





**వాస్తవం : మేడిపల్లి :** మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా, ఘట్కేసర్ సర్కిల్ పరిధిలోని పోచారం డివిజన్, పోచారం గ్రామం సర్వే నంబర్ 10/లో తెలంగాణ హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో నిర్మించనున్న ఇందిరమ్మ ఇండ్ల టవర్స్‌కు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార మరియు ప్రజా సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డితో పాటు మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొన్నారు.ఈ ప్రాజెక్టు ద్వారా మొత్తం 480 ఫ్లాట్లు నిర్మించనుండగా, ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.43.20 కోట్లుగా ఉంది.అనంతరం మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను మంత్రులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహా యాదవ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మైపాల్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మేడ్చల్ నియోజకవర్గం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు , సీనియర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గనుల్లో కోల్‌మాల్

## ❍40 లక్షల టన్నుల బొగ్గు మాయం

## ❍సిరుల సింగరేణిని అవినీతి గనిగా మార్చారు




- పెరిగిన అవినీతి.. తగ్గిన ఉత్పత్తి
- సింగరేణి సంస్థను అబాసు పాలు చేసి అమ్మకానికి పెట్టాలని చూస్తున్నారు
- సింగరేణిని కాంగ్రెస్ చంపే ప్రయత్నం చేస్తోంది
- కిషన్‌రెడ్డి, రేవంత్‌రెడ్డి మిలాఖత్ అయ్యే సింగరేణిలో అవినీతిని కొనసాగిస్తున్నారు
- కార్మిక గర్జనలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే సింగరేణిలో అవినీతి పెరిగిపోయి, ఉత్పత్తి తగ్గిపోయిందని, ఇందుకు కార్మికులు బాధ్యులు కారని, కాంగ్రెస్సే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. బుధవారం సాయంత్రం జవహర్‌లాల్ స్టేడియంలో జరిగిన సింగరేణి కార్మిక గర్జన బహిరంగ సభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.**



**వాస్తవం : గోదావరిఖని ప్రతినిధి**

కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే సింగరేణిలో అవినీతి పెరిగిపోయి, ఉత్పత్తి తగ్గిపో యిందని, ఇందుకు కార్మికులు బాధ్యులు కారని, కాంగ్రెస్సే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. బుధవారం సాయంత్రం స్థానిక జవహర్‌లాల్ స్టేడియంలో జరిగిన సింగరేణి కార్మిక గర్జన బహిరంగ సభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 2023లో బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో సింగరేణి 70మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేస్తే 2025-26 ఆర్థిక సంవత్సరంలో కాంగ్రెస్ సర్కారులో 58 మిలియన్ టన్నులకు బొగ్గు ఉత్పత్తి మాత్రమే ఎందుకు జరిగిందని ఆయన ప్రశ్నించారు. సైట్ విజిట్‌ల పేర ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి బావమరిది సృజన్‌రెడ్డి అవినీతికర చర్యలతో ఓబీ టెండర్లు ఆలస్యమై సింగరేణి ఉత్పత్తికి విఘాతం కలిగిందని కేటీఆర్ అన్నారు. సిరుల సింగరేణిని అవినీతి గనిగా మార్చారని, కోల్‌మాల్ దొంగలు పెరిగిపోయారని కేటీఆర్ ఆరోపించారు. కేసీఆర్ ఉన్నప్పుడు కరెంటు, నీళ్లు, బొగ్గుకు కొరత లేదని, ఇప్పుడు ఆ పరిస్థితి ఎందుకు ఏర్పడిందో కార్మిక లోకం ఆలోచించాలన్నారు. 40లక్షల టన్నుల బొగ్గును మాయం చేసిన ఈ దొంగలు గత మూడేళ్లుగా రూ.6,311కోట్లు సింగరేణి భవిష్యత్ కోసం పక్కన పెట్టామని, ఆ మొత్తాన్ని మాయం చేశారని కేటీఆర్ ఆరోపించారు. సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి జరుగడం లేదని, అందుకే విద్యుత్ కొరత ఏర్పడుతుందని సింగరేణి సంస్థను అబాసు పాలు చేసి అమ్మకానికి పెట్టాలని చూస్తున్నారని ఆయన అన్నారు. సింగరేణిని కాంగ్రెస్ చంపే ప్రయత్నం చేస్తున్నదన్నారు. వేల కోట్ల డిపాజిట్లతో ఉన్న సింగరేణి ఇప్పుడు ఓడీలు తెచ్చుకుని దివాళా తీసే స్థాయికి దిగజారిందన్నారు. మూసీ నదికి రూ.1.5లక్షల కోట్లు కేటాయిస్తున్న ముఖ్యమంత్రి సింగరేణికి బకాయి పడిన రూ.60వేల కోట్లను ఎందుకు చెల్లించడం లేదని ఆయన ప్రశ్నించారు. నైనీ టెండర్లలో, ఇతర ఓబీ టెండర్లలో అవినీతి జరిగిందని కేంద్ర బొగ్గు మంత్రిత్వశాఖకు ఫిర్యాదు చేస్తే ఇప్పటి వరకు ఎలాంటి చర్య లేదని, కిషన్‌రెడ్డి, రేవంత్‌రెడ్డి మిలాఖత్ అయ్యే సింగరేణిలో అవినీతిని కొనసాగిస్తు న్నారని, సింగరేణిలో యాజమాన్యం పని చేయడం లేదని, సృజన్‌రెడ్డే సింగరేణిని నడుపుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. మూడేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఓబీ, సోలార్, పవర్, జిలెటిన్ స్టిక్స్ లాంటి అనేక టెండర్లలో కుంభకోణాలకు పాల్పడ్డారన్నారు. సింగరేణి కార్మికులకు లాభాల వాటా 16శాతం నుంచి 32శా తంకు పెంచామని, కాంగ్రెస్ మూడేళ్లలో 2శాతం మాత్రమే పెంచిందన్నారు. సింగరేణి కార్మికులకు, సింగరేణికి ఏ నష్టం జరిగినా బీఆర్ఎస్ ఊరుకోదని, అవసరమైతే కోల్‌బెల్ట్ ప్రాంత మంత్రులు, ఎమ్మెల్యే ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ప్రతి నెల మూడు సార్లు మెడికల్ బోర్డులు నిర్వహించి డిపెం డెంట్ ఉద్యోగాలను ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. నిన్న జరిగిన ఆర్‌టీసీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పినట్టే సింగరేణిలో ఏ ఎన్నికలు వచ్చినా గులాబీ జెండాను ఎగురవేయాలని, ప్రభుత్వరంగ సంస్థలను కాపాడడం కేవలం కేసీఆర్ నాయక త్వంలో మాత్రమే సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణిని ఫర్ సేల్‌కు పెట్టిందని, ట్రాన్స్‌కోలో 26శాతం వాటాను ప్రైవేట్‌పరం చేస్తున్న దని, తరువాత సింగరేణి వంతేనని చెప్పారు. సింగరేణి చరిత్ర నిండా కార్మికుల తాగ్యాలు, బలిదానాలు ఉన్నాయని, వాళ్ల చెమట, నెత్తురుతోనే దేశానికి వెలుగులు అందుతున్నాయన్నారు. సింగరేణి కార్మికులు బొగ్గును మాత్రమే కాకుండా ఉద్యమా లను కూడా ఉత్పత్తి చేశారన్నారు. సకల జనుల సమ్మె దేశాన్ని గడగడ లాడించిందని, కేసీఆర్‌కు మీరు తెలంగాణ ఉద్యమంలో అండగా నిలిచిన విష యాన్ని ఎప్పుడూ మరిచిపోమని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్‌కు అధికారం మాత్రమే కాదని, తెలంగాణ పట్ల, సింగరేణి పట్ల బాధ్యత కూడా ఉందన్నారు.






కేసీఆర్ నాయకత్వంలో రెప్పపాటు కరెంటు పోలేదని, ప్రభుత్వాన్ని నడపడం అంటే డైలాగులు కొట్టడం కాదని ఆయన చెప్పారు. రైతులకు నీరు లేక బహిరంగంగానే కాంగ్రెస్‌కు ఓటు వేసినందుకు చెప్పుతో కొట్టుకుంటున్నారని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ వచ్చింది కరెంటు పోయిందని ఎద్దేవా చేశారు. గోదావరిఖని వచ్చినందుకే గడ్డం పెంచానని కేటీఆర్ చమత్కరించారు. టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ బహిరంగ సభలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, కౌశిక్‌రెడ్డి, కోవ లక్ష్మి, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, కోరుకంటి చందర్, దివాకర్ రావు, చిన్నయ్య, గండ్ర రమణారెడ్డి, టీ జీవన్‌రెడ్డి, మధు సూధనచారి, పుట్ట మధు, నాయకులు కోలేటి దామోదర్, కౌశిక హరి, హరీష్‌రెడ్డి, ఉష పాల్గొన్నారు.

# హైదరాబాదుడులో భారత్ బోల్తా

**ఉప్పల్ టీ20లో వెస్టిండీస్‌దే విజయం**
**శాంసన్, తిలక్, నితీశ్ మెరుపులు వృథా**
**శతక్కొట్టిన కెప్టెన్ హోప్**
**5 వికెట్లతో కీమో పాల్ దెబ్బ**

**హైదరాబాద్ :** కరీబియన్ పవర్ హిట్టర్లు మరోసారి తమ ఖలేజా చూపెట్టారు. సూపర్ ఫామ్‌లో ఉన్న కెప్టెన్ షై హోప్ (50 బంతుల్లో 4 ఫోర్లు, 9 సిక్సర్లతో 102 నాటౌట్) శతక విజృంభణకు తోడు ఫ్లాట్ వికెట్‌పై కీమో పాల్ (5/41) ఐదు వికెట్లతో పంజా విసరడంతో బుధవారం జరిగిన నాలుగో టీ20లో విండీస్ 24 పరుగుల తేడాతో భారత్‌ను ఓడించింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-2తో సమం చేసింది. ఈ హై స్కోరింగ్ పోరులో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన విండీస్ 20 ఓవర్లలో 247/3 స్కోరు చేసింది. షెర్ఫేన్ రూథర్‌ఫర్డ్ (26 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్లతో 49 నాటౌట్) కూడా మెరుపులు మెరిపించాడు. భారత బౌలర్లలో మయాంక్ యాదవ్ ( 0/52), అర్ష్‌దీప్ సింగ్ (1/52) ధారాళంగా పరుగులు సమర్పించుకున్నారు. అనంతరం భారీ ఛేదనలో టీమిండియా 19.3 ఓవర్లలో 223 రన్స్‌కే ఆలౌటైంది.సంజూ శాంసన్ (23 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్సర్లతో 56), తిలక్ వర్మ (25 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సర్లతో 43), నితీశ్ రెడ్డి (20 బంతుల్లో 1 ఫోర్, 4 సిక్సర్లతో 41) పోరాడినా ఓటమి తప్పలేదు. పాల్‌తో పాటు గుడకేశ్ మోతీ (2/13) రెండు వికెట్లు తీశాడు. హోప్ ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచాడు. సిరీస్ విన్నర్‌ను తేల్చే చివరి, ఐదో టీ20 శనివారం బెంగళూరులో జరగనుంది. కొండంత లక్ష్య ఛేదనలో భారత్‌కు ఓపెనర్ సంజూ శాంసన్ మెరుపు ఆరంభం అందించాడు. తొలి నాలుగు ఓవర్లలో 22 బంతులను అతనే ఎదుర్కొని మెరుపు అర్ధ శతకంతో అలరించాడు. ఇన్నింగ్స్ తొలి బాల్‌నే బౌండరీకి చేర్చిన శాంసన్.. షమార్ జోసెఫ్ వేసిన రెండో ఓవర్లో వరుసగా 4,6,6 బాదాడు. ఆపై ఛేజ్ బౌలింగ్‌లో 4,6, 6,4తో ఏకంగా 25 పరుగులు రాబట్టడంతో మూడు ఓవర్లకే స్కోరు 50 దాటింది. షెఫర్డ్ వేసిన తర్వాతి ఓవర్లో వరుసగా రెండు ఫోర్లు కొట్టి అర్ధ శతకం పూర్తి చేసుకున్నాడు. కానీ ఐదో ఓవర్లో బౌలింగ్‌కు దిగిన కీమో పాల్ తొలి బంతికి శాంసన్, నాలుగో బంతికి ఇషాన్ (6)ను ఔట్ చేసి భారత్‌ను దెబ్బకొట్టాడు. సంజూ క్రీజులో ఉన్నంతవరకు మూడు బాల్స్ మాత్రమే ఎదుర్కొన్న అభిషేక్ (29) ఆ తర్వాత తనదైన శైలిలో ఆడలేపోయాడు. నాలుగో నంబర్‌లో వచ్చిన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (16) రెండు ఫోర్లు కొట్టి స్ప్రింగర్ వేసిన తొమ్మిదో ఓవర్లో ఆంద్రూకు క్యాచ్ ఇచ్చి నిరాశపరిచాడు. అదే ఓవర్లో అభి తన తొలి సిక్స్ కొట్టగా.. అభిమానుల కేరింతల నడుమ క్రీజులోకి వచ్చిన లోకల్ బాయ్ తిలక్ వర్మ.. షెఫర్డ్ బౌలింగ్‌లో 4,6 బాదడంతో 11 ఓవర్లకు 126/3తో భారత్ బలమైన స్థితిలో నిలిచింది. కానీ, స్పిన్నర్ మోతీ వేసిన ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ బంతికి భారీ షాట్ ఆడిన అభిషేక్ లాంగాఫ్‌లో స్ప్రింగర్‌కు క్యాచ్ ఇవ్వగా.. తర్వాతి బాల్‌కే నమన్ ధీర్ (0) స్టంపౌటవడంతో భారత్ 135/5తో డీలా పడింది. చివరి 48 బంతుల్లో 116 పరుగులు అవసరం అయిన దశలో భారత్‌ను ముందుకుతీసుకెళ్లే బాధ్యత ఇద్దరు తెలుగు ఆటగ్లాళ్లైన తిలక్, నితీశ్ రెడ్డిపై పడింది. అభిమానుల అంచనాలకు తగ్గట్టే కీలక సమయంలో ఈ ఇద్దరూ భారీ షాట్లతో విండీస్ బౌలర్లపై ఎదురుదాడికి దిగారు. పాల్ బౌలింగ్‌లో స్వీప్ షాట్‌తో తిలక్ సిక్స్ కొడితే.. స్ప్రింగర్ ఓవర్లో నితీశ్ లాంగాఫ్ మీదుగా బంతిని స్టాండ్స్‌కు చేర్చాడు. అదే జోరులో షమార్ వేసిన 16వ ఓవర్లో నితీశ్ ఓ ఫోర్, వరుసగా రెండు సిక్సర్లతో స్టేడియాన్ని హోరెత్తించాడు. ఆపై, షెఫర్డ్ వేసిన లో ఫుల్ టాస్‌ను తిలక్ అద్భుతమైన షాట్‌తో లాంగాన్ మీదుగా సిక్స్‌గా మార్చి ఔరా అనిపించాడు. విజయ సమీకరణం 23 బంతుల్లో 53 పరుగులుగా మారగా.. తెలుగు క్రికెటర్ల జోరు చూస్తుంటే భారత్ మ్యాచ్ నెగ్గేలా కనిపించింది. కానీ, అదే ఓవర్ చివరి బంతికి మరో భారీ షాట్‌కు యత్నించి తిలక్.. క్యాచ్ ఔట్ అవడం భారత్‌ను దెబ్బతీసింది. ఆరో వికెట్‌కు 70 పరుగుల భాగస్వామ్యం ముగిసిన తర్వాత చివర్లో విండీస్ బౌలర్లు అద్భుతంగా పుంజుకున్నారు. 18వ ఓవర్లో స్ప్రింగర్ ఐదే రన్స్ ఇవ్వగా.. తర్వాతి ఓవర్లో నితీశ్, ప్రిన్స్ (0), అక్షర్ (3)ను పెవిలియన్ చేర్చిన కీమో పాల్‌ను విండీస్ విజయం ఖాయం చేశాడు. షమార్ వేసిన ఆఖరి ఓవర్ మూడో బంతి తర్వాతి అర్ష్‌దీప్ (5) భుజం నొప్పితో రిటైర్డ్ హర్ట్ అవ్వడంతో భారత పోరాటం ముగిసింది. కెరీర్ బెస్ట్ ఫామ్‌లో ఉన్న విండీస్ కెప్టెన్ షై హోప్ భారత పర్యటనలో నాలుగోసారి శతక మోత మోగించడంతో ఈ పోరులో కరీబియన్ టీమ్ భారీ స్కోరు సాధించింది. ఆట ఆరంభం నుంచే విండీస్ బ్యాటర్లు భారత్‌పై ఎదురుదాడికి దిగారు. ఆతిథ్య బౌలర్లు కట్టుతప్పడంతో పాటు ఫీల్డింగ్ తప్పిదాలు కూడా కరీబి యన్లకు కలిసొచ్చాయి. అర్ష్‌దీప్ వేసిన రెండో ఓవర్లో ఓపెనర్ జెవెల్ ఆంద్రూ (21) 6,4,4తో 17 రన్స్ రాబట్టాడు. మయాంక్ యాదవ్ బౌలింగ్‌లో 6,4తో టచ్‌లోకి వచ్చిన హోప్.. నాలుగో ఓవర్లో ప్రిన్స్ యాదవ్‌కు 6,4తో స్వాగతం పలికాడు. దాంతో కెప్టెన్ అయ్యర్ ఐదో ఓవర్లోనే స్పిన్నర్ అక్షర్ పటేల్‌ను బరిలోకి దింపాడు. తన రెండో బంతికే ఆంద్రూను ఎల్బీ చేసిన అక్షర్ నాయకుడి నమ్మకాన్ని నిలబెట్టాడు. కానీ, హోప్‌కు తోడైన షిమ్రన్ హెట్‌మయర్ (33) కూడా భారీ షాట్లతో విరుచుకుపడటంతో పవర్‌ప్లేను 79/1తో ముగించిన విండీస్ స్కోరు 7.4 ఓవర్లలోనే వంద దాటింది. తొమ్మిదో ఓవర్లో హెట్‌మయర్‌ను ఔట్ చేసి ప్రిన్స్ యాదవ్ బ్రేక్ ఇచ్చినా.. రోవ్‌మన్ పావెల్ (24) తోడుగా ముందుకెళ్లిన హోప్ 28 బంతుల్లోనే అర్ధ శతకం పూర్తి చేసుకున్నాడు. అక్షర్ వేసిన 12వ ఓవర్లో పావెల్, హోప్ చెరో ఫోర్, సిక్స్ బాదడంతో 22 రన్స్ వచ్చాయి. తర్వాతి ఓవర్లోనే కీపర్ క్యాచ్‌తో పావెల్‌ను అర్ష్‌దీప్ వెనక్కు పంపినా హోప్ మాత్రం తన ధాటిని కొనసాగించాడు. స్లాగ్ ఓవర్లలో అతనికి తోడైన రూథర్‌ఫర్డ్ మరోసారి మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. మయాంక్ వేసిన 17వ ఓవర్లో 6,4,6 కొట్టి స్కోరు 200 దాటించాడు. ఇంకోఎండ్‌లో జోరు కొనసాగించిన హోప్..నితీశ్ రెడ్డి వేసిన చివరి ఓవర్లో ఆఖరి రెండు బంతులకు సిక్సర్లు కొట్టి ఈ సిరీస్‌లో రెడో శతకం పూర్తి చేసుకోవడంతో పాటు భారత్ ముందు భారీ లక్ష్యాన్ని ఉంచాడు. హోప్, రూథర్‌ఫర్డ్ ద్వయం నాలుగో వికెట్‌కు అజేయంగా 91 పరుగులు జోడించింది.







# రేపు ఢిల్లీలో తిరంగా మార్చ్

**జంతర్ మంతర్‌లో**
**జాతీయ జెండా ఎగురేయడమే నేరమా?**
**దేశంలో అనధికారిక ఎమర్జెన్సీ..**
**సీజేపీ వ్యవస్థాపకుడు దీప్కే**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 14:** ఢిల్లీలోని కన్నాట్ ప్లేస్‌లో ఉన్న సెంట్రల్ పార్క్‌లో ఈ నెల 16న 'లెహ్రాదో తిరంగా' (త్రివర్ణ పతాకాన్ని ఎగరవేయండి) పిలుపుతో కొత్తగా నిరసనలు చేపడతామని కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే బుధవారం ప్రకటించారు. పార్టీ సీనియర్ నాయకులు సౌరవ్ దాస్, ఆశుతోష్ రాంకాలను ఐదు రోజుల జ్యుడిషియల్ కస్టడీకి అప్పగించడంపై దీప్కే స్పందించారు. కేంద్ర ప్రభుత్వం అసమ్మతిని అణచివేస్తున్నదని ఆరోపించారు. ఆశు, సౌరవ్‌లను ఐదు రోజుల జ్యుడిషియల్ కస్టడీకి పంపారు. వారి తప్పేంటి? జంతర్ మంతర్ వద్ద త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయడమే అని దీప్కే పేర్కొన్నారు. నరేంద్ర మోదీ..కొంచెం ధైర్యం చూపండి. అసమ్మతిని అణచివేయాలని మీకు అంతగా పట్టుదల ఉంటే ఇలాంటి పిరికిపంద చర్యల వెనుక దాక్కోవడం మానేసి అధికారికంగా అత్యవసర పరిస్థితిని ప్రకటించే ధైర్యం చేయండి అని దీప్కే సవాలు విసిరారు. అక్టోబర్ 16వ తేదీ సాయంత్రం 5 గంటలకు త్రివర్ణ పతాకంతో దేశ భక్తులందరూ సెంట్రల్ పార్క్‌కు రావాలని కోరుతున్నాను. త్రివర్ణ పతాకం ఎగరవేయడం నేరం కాదని మనం నిరూపిద్దాం అని పేర్కొన్నారు.నిరసనలకు అనుమతి రద్దయిన జంతర్ మంతర్‌కు చేరుకునేందుకు ఒక ప్రైవేట్ ఆవరణలోకి చొరబడటం, శాంతిని కాపాడాలన్న బెయిల్ షరతులను ఉల్లంఘించడం వంటి ఆరోపణలపై సీజేపీ నాయకులు సౌరవ్ దాస్, ఆశుతోష్ రాంకాలకు బుధవారం ఐదు రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించినట్టు పోలీసులు తెలిపారు. వారి సహచరుడు అజింక్యా షిండేను ఆరు నెలల పాటు శాంతియుతంగా సత్ప్రవర్తనతో మెలిగేలా కట్టుబాటు విధించి వ్యక్తిగత పూచీకత్తు, రూ.5,000 పూచీకత్తుపై విడుదల చేసినట్టు పోలీసులు చెప్పారు. పోలీసుల కథనం ప్రకారం, నిందితులు పదేపదే చట్టాన్ని ఉల్లంఘించడం, బెయిల్ పై విడుదల చేస్తే మళ్లీ చట్టాన్ని ఉల్లంఘించి ఇతరులను రెచ్చగొడతారనే అనుమానాన్ని వ్యక్తం చేసిన నివేదికను పరిగణనలోకి తీసుకున్న ప్రత్యేక ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ దాస్, రాంకాలను ఐదు రోజుల పాటు తీహార్ జైలుకు పంపుతూ ఆదేశాలు జారీ చేశారు. సెంట్రల్ ఢిల్లీ సమీపంలో బుధ వారం విద్యార్థి సంఘాలు, ఇతర సంస్థలు ధర్నాలు చేపట్టా యి. 'సర్', సీఈసీకి వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, ఇండియన్ యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నిరసనలు నిర్వహించాయి.